ప్రజాశక్తి

Vol. 5, no. 3

(Jul. 19, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 5, no. 3

(Jul. 19, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0.2.0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 6 సంచిక 8	: సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (ఎం) కంభంపాటి సత్యనారాయణ	★	పుచ్చలపల్లి సుందరయ్య [illegible] వెంకటరామయ్య [illegible] వాసుదేవరావు	బుధవారం 19-7-44

గాంధీజీ సూచనలను బలపరు[illegible]

రాష్ట్రీయకాంగ్రెసు[illegible]

"గాంధీజీ [illegible] చేసిన సూచనలు [illegible] [illegible] అవసరం. హిందూ - ముస్లిం [illegible] సంపూర్ణ స్వాతంత్ర్యంకై [illegible] సమర్థుడు."

— శ్రీ అయ్యదేవర [illegible]

"గాంధీజీ హిందూ - ముస్లిం [illegible] ను ఆమోదించడం, "[illegible]" [illegible] అవసరం, చూస్తే గాంధీజీ [illegible] అవుతుంది. [illegible] గాంధీజీ [illegible] ప్రజల్ని, [illegible] అదుర్దా సూచిస్తున్నారు... [illegible] వర్గమూ. ఇంకా [illegible] ప్రతిష్ఠంభనా పరిష్కారం [illegible] కాదు, కాంగ్రెసు [illegible] ఒకవైపే. [illegible] లేకపోయినా, అధికారాన్ని [illegible] కోవడానికి వీలవుతుంది."

— శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు

రాయబారాలు మళ్లా సాగించాలి

గాంధీ – జిన్నాలకు విజ్ఞప్తి

గాంధీజీ రాజాజీ ప్రతిపాదనలను ఆమోదించడంవల్ల కాంగ్రెసు - ముస్లిం లీగ్ ఐక్యత సుసాధ్యమయింది. మనదేశానికి వాయువ్యోత్తర సరిహద్దులోను, తూర్పు ప్రాంతంలోను, నివసించే ముస్లిం ప్రజలకు స్వయంనిర్ణయహక్కు తప్పక ఉంటుందని గాంధీజీ స్పష్టంగా అంగీకరించారు. పరిష్కారమార్గంలో యిదొక పెద్ద ముందంజ అనిచెప్పాలి. కాంగ్రెసువర్కింగు కమిటీ సభ్యులు జైల్లోనుండగానే, గాంధీజీ యీవిధంగా స్వతంత్రించి, కాంగ్రెసువైఖరిని స్పష్టం చేశారు. ముస్లింప్రజలు భారతదేశ స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొంటే, వారివారి జన్మభూములలో స్వతంత్రులుగా జీవించడానికి హక్కు ఉంటుందని కాంగ్రెసు ఇదివరలో తన వైఖరిని ప్రకటించివుంది. క్రిప్సు రాయబారాలు జరిగే రోజుల్లోనూ, 1942 ఆగస్టులో బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశానికి ముందూ, కూడా కాంగ్రెసు సర్వసాధారణమైన పద్ధతిలో యీసూత్రాన్ని అంగీకరించింది. ఇప్పుడా సూత్రానికి స్పష్టమైన రూపం వచ్చింది. అదే రాజాజీ ప్రణాళిక. ఈ ప్రణాళిక ముస్లిం ప్రజల అనుమానాలను తొలగిస్తే, వారి సహకారం తీసుకొనేందుకైతే ఎంతైనా తోడ్పడగలదు.

గాంధీజీ కాంగ్రెసు - లీగ్ ఒడంబడికకై ఎంత తహతహలాడుతున్నారో దీనివల్ల స్పష్టంగా తెలుసుకోవచ్చు. కాంగ్రెసు వర్కింగ్ కమిటీకూడా తనను బలపరుస్తుందనే విశ్వాసం ఆయనకుంది. జగత్‌నారాయణ లాల్ తీర్మానం (విడిపోయేహక్కు ఎవరికీ ఉండకూడదని) కాంగ్రెసుయొక్క ఆమోదాన్ని పొందిన తర్వాత ముస్లింలీగ్‌లో సహజంగా అనుమానాలేర్పడ్డాయి. వాటిని తొలగించడానికి గాంధీజీ యిప్పుడు పూర్తిగా ప్రయత్నించారు. తన భావాల కనుగుణ్యమైన విధంగా సంప్రతింపుల కవకాశం కలిగేటందుకు కృషి గావించారు.

జిన్నాగారిచ్చిన జవాబులో తానిందుకు వ్యతిరేకుణ్ణని చెప్పలేదు (ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు కూడా). రాజాజీ ప్రణాళిక సంప్రతింపులకు పునాది అనే విషయాన్ని ఆయన గుర్తించినట్లే మనం అర్థం చేసుకోవాలి. పత్రికలలో ప్రచురించబడిన ఉత్తర ప్రత్యుత్తరాలలో, ప్రణాళిక, దానిపై రాజాజీ చెప్పిన అభిప్రాయాలు మాత్రమే ఉన్నాయి. ఏ అంశాలపై స్పష్టీకరణ అవసరమని జిన్నాగారడిగారో, ఏ సమస్యలు సంభాషణలలో చర్చించబడ్డాయో ప్రజలకింకా తెలియదు. గాంధీజీ తనకు స్వయంగా వ్రాసినట్లయితే, పై ప్రణాళికను లీగ్ వర్కింగ్ కమిటీ యెదుట పెట్టడానికి జిన్నాగా రంగీకరించారు. ఈ సమస్యను తాను కూలంకషంగా చర్చించి సంప్రతింపులు కూడా ప్రారంభించుటకు సంసిద్ధతను తెలియజేశారు.

అయితే, ఉభయులమధ్య చాలాకాలం నుంచి వున్న అనుమానాలు, ప్రతిష్ఠ, అడ్డు వస్తాయి. చక్కని పద్ధతిలో హిందూ - ముస్లిం సమస్యను పరిష్కరించడానికి ప్రారంభింపబడిన ప్రయత్నం తాత్కాలికంగా విఫలమయింది.

జిన్నా అల్పసంఖ్యాక జాతులకు ప్రాతినిధ్యం వహించుతున్నారు. అందువల్ల ఆయనలో అనుమానాలు కలగడం సహజం. అలా అనుమానించే హక్కు ఆయనకుంది. జాతీయైక్యతను ఆచరణలో సాధించాలని ప్రయత్నించేవారందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఆయనలో అనుమానాలను తొలగించి, విశ్వాసాన్ని కలుగజేయాలి. రాజాజీ ప్రణాళికను లీగ్ వర్కింగ్ కమిటీ యెదుట పెట్టడానికి జిన్నా తన సంసిద్ధతను తెలియజేసినప్పుడు, రాజాజీ నిరాకరించి యుండవలసిందికాదు. వర్కింగ్ కమిటీ ఇయ్యబోయే అభిప్రాయానికి ముందుగానే జిన్నా తన అభిప్రాయం చెప్పాలని పట్టుపట్టవలసిందికాదు. ముస్లింజాతులు కోరే స్వయంనిర్ణయ హక్కు న్యాయమైనదనీ, లీగ్ నాయకులు గౌరవనీయులైన దేశభక్తులనీ రాజాజీ గుర్తించినప్పుడు, లీగ్ నాయకత్వం మరొక విధంగా నిర్ణయం తీసుకొంటుందనే అపనమ్మకం ఉండనవసరం లేదు. లీగ్ నాయకత్వం తన ప్రణాళికయందలి వేర్వేరు అంశాలపై ఇంకాయెక్కువ వివరణ, స్పష్టీకరణ, కావాలని కోరవచ్చు. తన అభిప్రాయం యిది అని స్పష్టంగా తెలియజేయడాని కవకాశం లీగుకు ఉండాలి. అప్పుడు సంప్రతింపుల దశ ప్రారంభమవుతుంది.

ముస్లింలీగు కోరిక న్యాయమైనదని రాజాజీ ప్రతిపాదనలు ఒప్పుకొన్నాయి; ఆకోరికయొక్క సారాంశాన్ని అంగీకరించాయి. అలాంటప్పుడు, రాజీ సంభాషణలకు ఆ ప్రతిపాదనలు చక్కని ప్రాతిపదికగ ఉండగలవని జిన్నా స్పష్టంగా ఎందుకు ప్రకటించలేదా అని లీగులోను బయటా, చాలమంది ఆశ్చర్యపోతున్నారు. అలాచేసి ఉన్నట్లయితే జిన్నా నిజంగా ముస్లింల నాయకుడిగ ప్రవర్తించి ఉండేవారు. ముస్లిమేతర దేశభక్తుల మన్ననలను చూరగొనేవారు. జిన్నా నిజంగా ఐక్యతను వాంఛిస్తున్నాడా అని కాంగ్రెసు, తదితర నాయకులలోను ఉన్న అనుమానాలను పూర్తిగ తుడిచివేసేవారు. ముస్లిమేతరుల భావాలను లీగుకోరికవైపు, కాంగ్రెసు - లీగు ఐక్యత సాధనవైపు పూర్తిగామొగ్గజేసేవారు.

కాని, జిన్నా వైఖరి ఏదయినప్పటికీ, రాజాజీ ప్రతిపాదనలను తిరస్కరించడం మాత్రం ఆయన చేయలేదు. తనసహచరుల ఎదుట వాటిని పెడతానన్నాడాయన. తొందరపడి రాజాజీ ఉత్తరప్రత్యుత్తరాలన్నిటినీ ప్రచురించడం పొరపాటు. ఎన్నో అడ్డంకులను దాటిరావలసి ఉన్నప్పుడు; హృదయాల్లో అనుమానాలు పొంచి ఉన్నప్పుడు, పరిణత ఫలితాలను చేకూర్చగలవి తంతివార్తలుకావు. జిన్నాగారిని ఒప్పించాలి. ఆయన పద్ధతులను అర్థంచేసుకొని ఇట్టి వైఖరిని నిర్ణయించుకోవాలి. లీగుతో తక్షణం ఐక్యతను నిర్మించుకోవాలంటే అనుసరించవలసిన మార్గమిది. అతనిని ముందుకు నెట్టుకొనిపోదలిస్తే లీగు నాయకత్వాన్నంతటినీ రెచ్చగొట్టడమవుతుంది; ఐకమత్య ప్రాప్తిని వాయిదా వేయడమవుతుంది.

రెండు పక్షాల్లోను ఐకమత్య వ్యతిరేకులున్నారు. రంగంలో వీరి నిప్పుడు విచ్చలవిడిగ వదిలివేయడమయింది. "మహాత్ముడసలు రాజీని వాంఛించలేద" ని లీగులోని సంకుచిత భావాలవారు గోలపెడ[illegible]. "జిన్నా బండారం బయటపడింది" [illegible] కాంగ్రెసులోని చాందసులు దాకా యిదే[illegible] కాని నిజపరిస్థితులేమిటి? లీగ్ యొక్క న్యాయసమ్మతమైన కోర్కెను కాంగ్రెసు అంగీకరించినట్లు [illegible] మహాత్ముడు జిన్నాకు [illegible] అని లీగ్ ప్రజాసామాన్యం ఎదురు [illegible]న్నారు. ప్రతిష్ఠంభనను తొలగించగల కాంగ్రెసు - లీగ్ ఐక్యతకు గాంధీజీ జిన్నా[illegible] సుముఖుల్ని చేయాలని కాంగ్రెసు ప్రజా[illegible] సమస్తం ఎదురు చూస్తోంది. ఈ అగాధ[illegible] యావలచేసి, విచ్ఛిన్నకారులు వీరిని [illegible] వేయవలసిందేనా? వీరి ప్రయత్నాలు [illegible] ఒకరిపై నొకరు నిందలు మోపడం[illegible] తృప్తిపడి కూర్చోవలసిందేనా? ఇప్పటి[illegible] ఈ విచారకర పరిస్థితుల నింకా [illegible] వీయకూడదు. గాంధీ - జిన్నా సమావేశం సాధ్యం కావడానికి తగినచర్య వెంటనే తీసుకోవాలి.

ఈ నెల 30వ తేదీన లీగు కార్యనిర్వాహకవర్గం సమావేశమవుతుంది. ఈ సమావేశం ప్రతిష్ఠంభ[illegible] రాజాజీ ప్రతిపాదనలను గాంధీజీ అంగీకరించడం లీగు ఉద్యమానికొక గొప్పవిజయం[illegible] ఈ సమావేశం గుర్తించాలి. వారొప్ప[illegible] మార్గాన్నిగాక - రాజీకుదుర్చుకోవాలనే దీక్ష[illegible] నిర్మాణయుక్తమైన సూచనలను చేయాలి.

గాంధీజీ అస్వస్థతతో ఉన్నారు. కాని, జిన్నాజీకి ఒక స్నేహపూర్వకమైన జాబును వ్రాయగలస్థితిలో ఉన్నారు. రాజాజీ ప్రతిపాదనలను స్పష్టంగా బలపరుస్తూ, లీగుయొక్క మాట[illegible]లనుకోరుతూ, పై సమావేశం జరిగేలోగానే జిన్నాకు చేరేలా ఒక జాబును వ్రాయాలి.

గాంధీవ్యతిరేకభావాలు జిన్నాకు [illegible]ప్పాన్ని ప్రసాదించవు. జిన్నా వ్యతిరేక పుక్కిటిపురాణాలు ప్రస్తుత ప్రతిష్ఠంభనను తొలగించుటలో గాంధీజీకి తోడ్పడవు. ఇద్దరూ కదిలిరావాలి. ఒకరొకరు ఆడిపోసుకోవడం వల్ల ప్రయోజనంలేదు.

— 'పీపుల్సువార్' సంపాదకీయం

ప్రజాశక్తి

బుధవారం 19—7—44

గాంధీజీని బలపరచండి

గాంధీజీ 'న్యూస్ క్రానికల్' పత్రికా విలేఖరికి యిచ్చిన స్టేట్‌మెంటులో భారత రాజకీయ ప్రతిష్టంభన తొలగించడానికి చక్కని సూచనలు చేశారు. ముస్లిం జాతుల స్వయంనిర్ణయహక్కును అంగీకరించుతూ చేసిన రాజాజీ ప్రణాళికను బలపరచి జాతిస్వాతంత్ర్యానికి పునాదివేశారు. గాంధీజీచేసిన ఈ ప్రకటనలు చరిత్రాత్మకమైనవి. భారతప్రజలఐకమత్యాన్ని నిర్మించి, జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోడానికి, మిత్రరాజ్యాల విజయానికి తోడ్పడటానికి, చక్కని అవకాశమిస్తున్నాయి.

గాంధీజీ 1942 నాటికి, నేటికి పరిస్థితులు ఎంతో మారిపోయాయన్నారు. 'చరిత్ర చర్విత చర్వణం' కాకూడదని స్పష్టపరిచారు. శాసనోల్లంఘనం జరిపే ఉద్దేశమే తనకులేదని తేటతెల్లంచేశారు. ఈ ప్రకటన ద్వారా గాంధీజీ ప్రతిష్టంభనను కొనసాగించాలనే అధికారుల పన్నాగాన్ని విరగగొట్టారు. అంతేగాక ప్రతిష్టంభన కొనసాగితే మరీ అరాచక పరిస్థితులు కలిగించాలని ఆశించుతున్న జపాన్ అనుకూలురగు కాంగ్రెసు సోషలిస్టుల, ఫార్వర్డుబ్లాకువారి, ఆశలు నిరాశలయ్యాయి.

"నేడు సివిల్ పరిపాలనపై సంపూర్ణాధికారం గలిగిన జాతీయప్రభుత్వం యిస్తే భారతదేశం సంతృప్తి పడుతుంది. 1942లో యిలాకాదు. కేంద్రశాసనసభలో సభ్యులుగా యెన్నుకోబడినవారినుండి యీ జాతీయ ప్రభుత్వం ఏర్పడుతుంది. యుద్ధానంతరం భారత స్వాతంత్ర్యం గుర్తించబడునని నేడే ప్రభుత్వం ప్రకటించాలి" అని గాంధీజీ తెలియజేశారు. యుద్ధకాలంలో వైస్రాయికి, సేనాధిపతికి సైన్యాలపై సంపూర్ణాధికారం వుండాలని గాంధీజీ స్పష్టంగా అంగీకరించారు. జాతీయ ప్రభుత్వం దేశరక్షణకు హృదయపూర్వకంగా సహాయపడుతుందని తెలియజేశారు. ఈసూచనలు ప్రతిష్టంభనను తొలగించడానికి గాంధీజీ సుముఖత్వాన్ని తెలుపుతున్నాయి. బ్రిటిషు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రపంచప్రజలకు చక్కని అవకాశమిస్తాయి.

ఈ సూచనలు ననుసరించి ప్రభుత్వంతో రాయబారాలు నడపడానికి గాంధీజీ కోరుతున్నారు. అందుకొరకు వర్కింగ్‌కమిటీ సభ్యులతో సమావేశమయే అవకాశాలు కలిగించాలని గాంధీజీ వాంఛిస్తున్నారు. శాసనోల్లంఘనం మానివేసి, జాతీయప్రభుత్వం నిర్మించడానికి గాంధీజీ ఆచరణయోగ్యమైన ప్లానును సూచించారు. స్వయంనిర్ణయసూత్రాన్ని అంగీకరించి కాంగ్రెసు లీగ్ ఐక్యతకు మార్గం చూపారు.

అన్నిపార్టీలు, దేశభక్తులు, ప్రజలందరూ గాంధీజీని బలపరచి ప్రతిష్టంభనను తొలగించడానికి పోరాడాలి. సభలు జరిపి, తీర్మానాలు చేసి మహాత్మునికి అండగా ప్రజలమంతా వున్నామని రుజువుచేయాలి. నాయకులను వెంటనే విడుదలచేయాలని ఆందోళనచేయాలి.

స్వయం నిర్ణయసూత్రాన్ననుసరించి ముస్లింలీగ్-కాంగ్రెసు ఐక్యతనునిర్మించడానికి దేశభక్తులు, జాతీయ పత్రికలు తోడ్పడాలి. ఇదివరకేవున్న సందేహాలను తొలగించాలి. అంతేగాని గాంధీజీ అన్నట్లుగా "ముస్లింలీగ్ ఏదోచేస్తుందని ముందుగానే" లేనిపోని అపోహలను ప్రచారం చేయకూడదు. అదేవిధంగా ముస్లిం దేశభక్తులు కాంగ్రెసును అర్థంచేసికొని, ఐకమత్యాన్ని నిర్మించడానికి కృషిచేయాలి. అపుడే భారత ప్రజలు స్వాతంత్ర్యాన్ని, ముస్లిం జాతులు స్వయంనిర్ణయ హక్కును, సాధించగల్గుతారు.

★ సవరాజకీయాలు

"అమెరీకి పరాజయం, గాంధీజీకి విజయం"

—★—

మహాత్ముని సూచనలపై బ్రిటిష్ ప్రజాభిప్రాయం

— కంభంపాటి సత్యనారాయణ

గాంధీజీ భారతదేశప్రతిష్టంభనను పరిష్కరించడానికి "న్యూస్‌క్రానికల్" పత్రికా విలేఖరిద్వారా చేసిన సూచనలు అభివృద్ధినికోరే బ్రిటిష్ ప్రజలలో క్రొత్త ఆశలను రేకెత్తింపుచున్నాయి. భారతీయులకు, బ్రిటిష్ ప్రజలకు మధ్య అభేద్యమైన ఐక్యతను నిర్మించి, అట్టి ప్రజాఐక్యతద్వారా ఫాసిజాన్నినాశనంచేసి, స్వేచ్ఛాప్రపంచాన్ని నిర్మించడమే బ్రిటిష్ ప్రజల ఆశయం. ఈ ఆశయసిద్ధికి వివిధపార్టీల బ్రిటిష్ ప్రముఖులు,బ్రిటిష్ పత్రికాధిపతులు, గాంధీజీ ప్రకటనలను ఆధారంగా తీసుకొని, తమ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు.

బ్రిటిష్ పత్రికలు

ఉదాహరణకు, బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "డెయిలీ వర్కర్" ఈక్రింది విధంగా వ్యాఖ్యానించింది : "పాశ్చాత్య రాజకీయజ్ఞులలో ఎక్కువమంది యీ విధంగా తమ అభిప్రాయాలనుగాని, పాలసీనిగాని, రాజీకొరకు బహిరంగంగా మార్చుకోవడం మనంచూడలేదు. ఇక గాంధీజీ - వైస్రాయి సంప్రదింపులకుగాని, గాంధీజీ - వర్కింగ్‌కమిటీ సమావేశానికిగాని ప్రభుత్వం యివ్వకుండ ఎట్టి కారణం చూపలేదు. ఇప్పుడుకూడా ఆటంకాలను కలిగిస్తే, అవి ఒక పాతుగా ప్రపంచానికి వెల్లడి అయి, భారతదేశ సమస్య వల్ల బ్రిటిషు ప్రభుత్వం సుముఖంగా లేదనీ, విపరీతమైన భయాలువెల్లడిస్తుందనీ, అర్థమవుతుంది."

"న్యూస్‌క్రానికల్" పత్రిక యిలా వ్యాఖ్యానించింది : "రెండుసంవత్సరాలక్రితం గాంధీజీచూపినవైఖరి అంతఎక్కువ సహాయకారిగాలేదు. కాని, యిప్పుడలాకాదు. భారతదేశ భవిష్యత్తునుగురించి అంతకంటె యెక్కువ సహాయపడే విధంగా యిప్పుడాయన వరిశీలిస్తున్నారు. ఇంకా కొన్ని కొన్ని అంశాలపై స్పష్టమైన అభిప్రాయం ఏర్పడవలసివున్నాయి [illegible] తిరిగి అంకురించాయి. భారతదేశ సమస్యాపరిష్కారానికి వేవెల్ ప్రభువు (వైస్రాయి), అమెరీ (ఇండియా కార్యదర్శి), ముందుకురావాలి."

"న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్" అనే పత్రిక యితర కాంగ్రెసువాదులందరినీ వెంటనే విడుదలచేసి, కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రజామంత్రివర్గాలను నెలకొల్పవలసినదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఇలాగే "మ్యాంచెస్టర్ గార్డియన్", "యార్క్‌షైర్‌పోస్టు" వంటి లిబరల్ పత్రికలు మహాత్ముని ప్రకటనకు సంతోషం తెలియజేస్తూ, ఇక యిప్పుడు ముందుకు రావలసింది బ్రిటిష్ అధికారవర్గమేనని ప్రకటిస్తున్నాయి.

బ్రిటిష్ ప్రముఖులు

ఇక, వివిధపక్షాల బ్రిటిష్‌ప్రముఖులు ఏమేమి అభిప్రాయాలు ప్రకటిస్తున్నారో చూద్దాం. అధికారవర్గానికి చెందినవారు, కన్సర్వేటివ్‌పార్టీవారుతప్ప, మిగతా అన్నిపార్టీలనాయకులు, ప్రజలు, గాంధీజీ ప్రకటనను సంతోషంతో ఆహ్వానించుతున్నారు. "అమెరీ యే విషయంపై ఓడిపోయాడో, గాంధీజీ ఆవిషయంపై జయం సంపాదించాడు" అని లేబర్ పార్టీనాయకుడు మిస్టర్ ... తెలియజేశారు. లిబరల్‌పార్టీ నాయకుడైన పెర్సీహారిస్ భారతదేశ సమస్యను చర్చించుటకై పార్లమెంటు సమావేశం కావలసియున్నదనీ, అందులో గాంధీజీచేసిన క్రొత్తసూచనలుచర్చించబడాలనీ,ప్రకటించాడు. బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ తరపున పామీదత్తు యిలాచెప్పాడు : "ప్రతిష్టంభనను పరిష్కరించడానికి, ఫాసిస్టువ్యతిరేక పోరాటంలో ఉభయదేశాలమధ్య రాజీబరగడానికి, భారతదేశ ప్రజాభిప్రాయం ఎన్నిమినహాయింపులతో ముందుకొచ్చిందో బ్రిటిష్ ప్రజలు, గ్రహించాలి....అమెరీ బ్రిటిష్ ప్రజాభిప్రాయాన్ని ఇంకా తిరస్కరించదలచుకుంటే; వెంటనే అతణ్ణి తొలగించాలని డిమాండ్ చేయవలసివుంది."

వ్యతిరేక శక్తులు

కాని ఇంగ్లండులో "స్టేట్స్‌మన్" వంటి కన్సర్వేటివ్ పత్రికాధిపతులు, వరకార్డ్ మూస్టర్‌వంటి అభివృద్ధి విరోధకులు, మహాత్ముని ప్రకటనపై దుష్ప్రచారం ప్రారంభించారు. ఆయన సూచనలు సంగీకరిస్తే దేశం చిన్నాభిన్నమైపోతుందని కొందరూ, యుద్ధకాలంలో యిట్టి తీవ్రమైన మార్పులు పనికిరావని మరికొందరూ, దాడిప్రారంభించారు. స్వతంత్ర లేబర్‌పార్టీ తరపున నడుస్తున్న "న్యూలీడర్" పత్రిక జాతీయప్రభుత్వం, సంయుక్త మంత్రివర్గాలు భారతీయులకు నిజమైన అధికారాన్ని యివ్వజాలవనీ, అందువల్ల వాటిని నిరాకరించాలనీ, తీవ్రవాద పదజాలంతో బ్రిటిష్ ప్రజలను, భారతీయులను మోసపుచ్చజూస్తోంది.

మనదేశంలో కూడా హిందూమహాసభ నాయకుడైన సావర్కారు, డాక్టర్ మూంజీ కాంగ్రెసుపై యిష్టం వచ్చినట్లు రాళ్ళు రువ్వుతున్నారు. ముస్లిం లీగ్‌తో కాంగ్రెసు కుట్రలు సల్పుతోందనీ, హిందువుల శ్రేయస్సును భిన్నంగా వర్తిస్తోందనీ, ప్రకటనలు గావిస్తున్నారు. ఇండియాను చిన్నాభిన్నం చేయడానికే గాంధీజీ యిలా క్రొత్తమార్గం అవలంబిస్తున్నాడంటూ డాక్టరు ఖరే వంటి ఎగ్జిక్యూటివ్‌కౌన్సిలర్లు ప్రజాభిప్రాయాన్ని వక్రమార్గాలలో నడిపించజూస్తున్నారు.

"జమీన్‌రైతు" పోకడ

ఇక "జమీన్‌రైతు" వ్యాఖ్యానం చూదాం. 14-7-44 వ తేదీ సంచికలో "జమీన్‌రైతు" యిలా సంపాదకీయం వ్రాసింది :

"ఏ స్వాతంత్ర్యముకై తపించుచున్నారమో, ఆ స్వాతంత్ర్యంకొరకు జాతీయోద్యమ చరిత్రలో కని విని యెరుగనంతటి త్యాగాలుచేసిన, విప్లవ, వీరులు, ప్రజానీకులు స్వాతంత్ర్య హోమగుండంలో సమిధలైన విప్లవకారుల యీనాడు ఆ స్వాతంత్ర్య భవన్య గాంధీజీయే యిలా దిగజారడం హర్షనీయం గాజాలదని సహించుచున్నాము. ప్రతిష్టంభన పరిష్కారముకంటూ యీనాడు గాంధీజీచేసిన సూచనలు అలనాటి క్రిప్సు ప్రతిపాదనల అవతారమేగాని అన్యం కాదనవలసియే వుంది....ఏ సూచనలైతే రెండుసంవత్సరాలక్రితం కాంగ్రెసు త్రోసివేసిందో, అంతకన్న అధ్వాన్నమైన సూచన గాంధీజీ చేయడం - అవి గాంధీజీ మాటలతో అజాగా - ప్రజలు ఆమోదించజాలరు."

గత రెండుసంవత్సరాలనుండీ కమ్యూనిస్టు వ్యతిరేక బురదతో కాంగ్రెసు దేశభక్తుల్ని తప్పుడుమార్గాలలో నడిపించ ప్రయత్నించిన "జమీన్‌రైతు" పత్రిక నేడు నగ్న స్వరూపంతో బట్టబయలై నదే అనేక సందర్భాలతో కాంగ్రెసుయొక్క ఫాసిస్టు వ్యతిరేక పంథాను పెడార్థంతో వ్యాఖ్యానిస్తూ, అవసరమైనప్పుడు కాంగ్రెసుపేరును ఉపయోగించుకొంటూ, ప్రజాఐక్యమాలను విచ్ఛిన్నం చేయజూచిన యీ జాతీయ విద్రోహ పత్రిక యిప్పుడు బహిరంగంగా గాంధీజీని దూషించడం ప్రారంభించింది. గాంధీజీ విడుదలయి ప్రతిష్టంభనను అంతంచేయడానికి ముందడుగు వేస్తుంటే; స్వాతంత్ర్య మార్గమంతో "దిగజారిపోయా" రంటూ వ్యాఖ్యానిస్తోంది. కమ్యూనిస్టులే కాంగ్రెసు బురదతో జాతీయవ్యతిరేక పంథాను అవలంబించారని యిన్నాళ్లనుండీ ప్రచారంచేసిన "జమీన్‌రైతు" యీనాడు తన నిజస్వరూపాన్ని ఎలా బట్టబయలు చేసుకొంటున్నదో కాంగ్రెసు సోదరులు గ్రహించాలి.

(మిగతా 7 వ పేజీలో)

"యుద్ధసమయంలో శాసనోల్లంఘనం జరపను"

★

నేను జులై 4 వ తేదీనాడు గాంధిగారిని పంచగనిలో దర్శించాను. "మాపత్రికా సంపాదకుడు భారత రాజకీయసమస్యా పరిష్కారానికి సహాయ పడతానని ఆతురత ప్రకటిస్తున్నారు. ఢిల్లీ వెళ్లి నేను ఆకాటంగం చెందాను. మీరు మాత్రము నాకు ఆశాభంగం కలిగించరని నమ్ముతున్నాను," అని ప్రారంభించాను.

"వైస్రాయిని మీరుచూచి ఉంటారను కొంటి. ఆయనతో మీరు యేమి చెప్పిఉండేవారు?" అని నేనడిగాను. గాంధీజీ తక్షణం యిలా సమాధానమిచ్చారు: "యుద్ధకృషికి భంగం కలిగించడానికి బదులు సహాయపడతానని చెప్పడానికే ఇంటర్వ్యూ కోరానని చెప్పియుండేవాణ్ణి. కాని కాంగ్రెసు వర్కింగ్ కమిటీసభ్యులను చూడందే నేనేమీ చేయలేను. ఎందువల్లనంటే ఆగస్టు తీర్మానం ప్రకారం, నాకివ్వబడ్డ అధికారం నా అరెస్టుతోనే అంతమయింది. నేను విడుదలకాగానే, ఆ అధికారం పునరుద్ధరించబడలేదు. నా వ్యక్తిగత అభిప్రాయాల్లో మీకు అభిలాషఉండదు. కాని నేనే ప్రాతినిధ్యం వహించి మాటాడితే, మీకు అభిలాషకలుగుతుంది."

అయనయిలా మాట్లాడుతుండగా,నేనిలా అన్నాను: "భారత ప్రజానీకంపై మీకున్న పలుకుబడిమూలాన, వైస్రాయిగాని, మరెవరైనాగానీ, మీమనోభావాన్ని తెలుసుకోడానికి కుతూహల పడతారు."

గాంధీజీ సమాధానమీలాయిచ్చారు, "నేను ప్రజాతంత్రవాదిని. నాకున్న పలుకుబడిని స్వార్థం కొరకు వినియోగించుకోను. ఏ కాంగ్రెసు సంస్థయొక్కనిర్మాణంలో నేనుభాగస్వామినో, ఆసంస్థకుప్రయోజనకారిగా ఉండే ప్రజలపై నాకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటాను."

తిరిగి నేను ఆయనసుమధ్య ఆపి, యిలా మాట్లాడాను: "వర్కింగ్‌కమిటీ సభ్యులను చూడడానికి మీకు అనుమతి విచ్చే ముందు, మీరు వారి నెలా మీ అభిప్రాయానికి త్రిప్పుకునేదీ వైస్రాయి తెలుసుకోవాలనుకుంటాడు."

గాంధీజీ సమాధాన మిలా చెప్పారు : "చరిత్రచర్వితచర్వణం కాకూడదు. 1942 నాటి పరిస్థితులీనాడు అంతరించాయి. గత రెండుసంవత్సరాల్లో ప్రపంచం ముందుకు పడిచింది. పరిస్థితులను పూర్తిగా తిరిగి అవలోకించి, పునరాలోచించాలి. కాంగ్రెసు వర్కింగ్‌కమిటీతో సంప్రదించడంలో గల ఉద్దేశ్యమేమంటే, నా విడుదల అయినప్పటినుంచి నాలో కలిగిన రాజకీయభావ పంచలనమెడల వారెట్టివైఖరిని వహిస్తారో తెలుసుకోడానికే. 1942లో ప్రభుత్వంచేత భగ్నంచేయబడ్డ సంభాషణలను తిరిగి యెత్తుకోవలసిఉంది. నేనప్పుడు ప్రపంచమంలో రాయబారాలు జరిపి, అవి విఫలమైతే, అవసరమని నాకు తోచినమీదట,శాసనోల్లంఘనాన్ని ప్రారంభం చేయాలనిఉండేది. వైస్రాయితో యీ విషయం ప్రసంగిద్దామని నాకభిప్రాయ మున్నది. వర్కింగ్‌కమిటీ సభ్యులమనోభావాన్ని తెలుసుకున్నపుడే, నేనలాచేయగలను."

వర్కింగ్‌కమిటీతో సమావేశం

నేనప్పుడిలా అన్నాను: "కాంగ్రెసువర్కింగ్ కమిటీవారలనుకొనడంవలనతంగా కాంగ్రెసుపేర సత్యాగ్రహోద్యమాన్ని సాగించడానికి తిరిగి మీకుఅధికారాలివ్వబడతాయేమోనని వైస్రాయ అభిప్రాయపడవచ్చును. ఆగస్టు తీర్మానాన్ని, సత్యాగ్రహోద్యమాన్ని మీరు సమర్థించడం బట్టి వైస్రాయి పైఅభిప్రాయానికి రావచ్చును. వర్కింగ్‌కమిటీతో మీకు సంప్రదింపులుజరిపి బయటకురాగానే వైస్రాయివైపు మీరు చూపిస్తూ, 'ఈపనిచేయి; లేకపోతే ఉద్యమాన్ని ఆరంభిస్తాను. ఈనాటికన్న పరిస్థితులు విషమించుతాయి' అని బెదరించుతారేమోనని వైస్రాయి అనుమానం."

దీనికి గాంధీజీ ఇలా జవాబుచెప్పారు: "బ్రిటిష్ ప్రజలకు నేనెప్పుడూ మిత్రుడనని నేను చెప్పేమాటల్లో నమ్మకం లేకపోవడమే వైస్రాయిఅనుమానాలకు, భయానికి కారణం. కాబట్టి ప్రమాదకరమైన కారణం ఉంటేనేతప్ప, యుద్ధసమయంలో నేనెప్పుడూ శాసనోల్లంఘనంఅనే ఆయుధాన్ని ఉపయోగించను. ఉదాహరణకు, సహజసిద్ధమైన భారత స్వాతంత్ర్యాధికారాన్ని ప్రభుత్వం నిరాకరిస్తే, శాసనోల్లంఘనం సంభవమవుతుంది."

శాసనోల్లంఘనం జరుగదు

నేనడిగినతర్వాతప్రశ్నయిది: "వర్కింగ్ కమిటీ సభ్యులను రేపు విడుదలచేస్తారనుకోండి. భారతదేశం కోరేకోర్కెను ప్రభుత్వం యివ్వనిరాకరిస్తే, మీరుశాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభిస్తారా ?"

గాంధీగారిలా సమాధానమిచ్చారు : "వర్కింగ్‌కమిటీ సభ్యులు విడుదలైతే, పరిస్థితులను కూలంకషంగా చర్చిస్తుంది. వర్కింగ్‌కమిటీ సభ్యులు నాతో కూడా చర్చిస్తారు. ఈ నాడు శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించే అభిప్రాయంనాకులేదని మీకు చెబుతున్నాను. దేశాన్ని తిరిగి 1942 రోజులనాటికి తీసుకుని పోలేను. చరిత్ర చర్వితచర్వణం కాకూడదు. కాంగ్రెసు అధికారం ఇవ్వకపోయినా ప్రజల్లో నాకు ఉన్నదని చెప్పబడే పలుకుబడిమీద ఆధారపడి, నాకిష్టం వచ్చినప్పుడు శాసనోల్లంఘనాన్ని సాగించగలను. కాని, అలాచేయడం బ్రిటిష్ ప్రభుత్వాన్ని చిక్కుల్లో పెట్టినట్లే అవుతుంది. ఇది నా ఉద్దేశం కాదు. ప్రజలు బాధలు పడుతుంటే, వర్కింగుకమిటీ సభ్యులుచేతులు ముడుచుకుని కూర్చోరు. అధికారం, బాధ్యత భారతప్రజలపరం అయితేనేతప్ప, ఆహార సమస్యను చక్కబరచి, ప్రజలబాధలు పోగొట్టలేమని నా దృఢవిశ్వాసం. ప్రభుత్వాధికారం భారతీయుల పరం కానిదే, ప్రజల బాధలు నివారించడానికై కాంగ్రెసువాదులు, యితరులు చేసే ప్రయత్నాలవల్ల, తప్పకుండా ప్రభుత్వంతో ఘర్షణబురావచ్చును."

గాంధీగారిని మరల మధ్యలో ఆపి యిలా అన్నాను : "ఇప్పుడున్న పరిస్థితులను బట్టి, ప్రభుత్వం అధికారాన్ని ప్రజాయత్తం చేస్తుందని నాకు నమ్మకంలేదు. యుద్ధం సాగుతూ ఉండగా, యీ ప్రభుత్వం భారత స్వాతంత్ర్యవాంఛను అంగీకరించదు."

గాంధీజీ, తాను ఈరోజునకోరేకోర్కెకూ, 1942 లో కోరిన కోర్కెకూ, భేదంకన్నదని జవాబు చెప్పారు. సివిల్ పరిపాలనపై సంపూర్ణాధికారం కలిగిన జాతీయప్రభుత్వం యిస్తే, తాసీ రోజున సంతృప్తి చెందుతానని తెలియజేశారు. కాని 1942 లో యిలాకాదు. కేంద్ర శాసనసభలో ఎన్నికలద్వారా సభ్యులైవున్న వారినుండి ఈ జాతీయప్రభుత్వం ఎన్నుకోబడుతుంది. "దీని అర్థం ఏమంటే, యుద్ధానంతరం సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందని ప్రభుత్వం ప్రకటించాలన్న మాట". అని గాంధీజీ స్పష్టంచేశారు.

'న్యూస్‌క్రానికల్' ప్రతికా విలేఖరితో మహాత్ముని ప్రసంగం

మహాత్మాగాంధి యీనెల 12 వ తేదీ రాత్రి రెండు ప్రకటనలుచేశారు. వాటి సారాంశమిది :

కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యులతో సంప్రదించకుండా, యేమీ చేయలేనని గాంధీజీ తెలియజేశారు.

తాను వైస్రాయిని కలుసుకొని ఉంటే, యుద్ధప్రయత్నాలను అరికట్టడానికిగాక, సహాయపడడానికే ఇంటర్వ్యూకొరకు అర్థించానని తెలిపి ఉండేవాడినని గాంధీజీ అన్నారు.

సహాయ నిరాకరణోద్యమం సాగించడం తన ఉద్దేశం కాదన్నారు. చరిత్ర చర్వితచర్వణం కాకూడదనీ, తిరిగి భారతదేశాన్ని 1942 దశకు లాగుకొనిపోజాలననీ, తెలియజెప్పారు.

గత 2 సంవత్సరాల్లో, ప్రపంచ స్థితిగతులు మార్పుచెందాయి; పరిస్థితులన్నిటినీ సాకల్యంగా పునరాలోచించాలన్నారు.

ఈరోజున గాంధీజీ సివిల్ పరిపాలనపై పూర్తిపెత్తనంతోకూడుకున్న జాతీయ ప్రభుత్వాన్నియిస్తే సంతృప్తిచెందుతారు.

జాతీయ ప్రభుత్వం యేర్పడితే, దానిలో పాల్గొనమని గాంధీజీ కాంగ్రెసుకు సలహాయిస్తారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని గట్టినమ్మకం చిక్కగానే, తాను బహుశా కాంగ్రెసుకు సలహాదారుడుగా ఉండే హోదానుండి విరమించుకుంటానన్నారు.

పై ఉదహరించబడ్డ రెండు ప్రకటనలు "న్యూస్ క్రానికల్" పత్రిక విలేఖరి అయిన గెల్డర్‌తో సంభాషణ ముగించినవెనుక చేశారు. మహాత్మాజీకి—గెల్డర్‌కు మధ్య చర్చ యీ క్రిందివిధంగా నడచింది; జరిగిన చర్చను గెల్డర్ పాఠకులకు యిలా తెలియజేశాడు :

★

ఇది 1942 లో కంటె అభివృద్ధికరమైన సూచనగా నాకు తోచింది. రైల్వేలు, రేవుపట్టణాలు మొదలైనవి మిలిటరీ స్వాధీనంలోనే ఉంటాయా ? అని నేను ప్రశ్నించాను. మిలిటరీకి ఏయే సౌకర్యాలు అవసరమవుతాయో, అవన్నీ యివ్వడానికి జాతీయప్రభుత్వం అంగీకరిస్తుందని గాంధీజీ జవాబు చెప్పారు. కాని, వాటిపై అధికారం మాత్రం జాతీయ ప్రభుత్వానికుంటుంది. ఇప్పుడున్న ఆర్డినెన్సు పరిపాలనకు బదులు జాతీయ ప్రభుత్వం ధుమూలు పరిపాలనను కొనసాగిస్తూ వుంటుంది.

"వైస్రాయి ఉంటాడా ?" అని నేను ప్రశ్నించాను. దానికి గాంధీజీ యిలాచెప్పారు ; "ఉంటాడు. కాని అతడు ఇంగ్లండ్‌లో వరిపాలించే రాజుహోదాలోనే ఉంటాడు. అధికార బాధ్యత గలిగిన మంత్రివర్గంయొక్క సలహాలననుసరించి వ్యవహరిస్తూ ఉంటాడు. కేంద్రంలో యేర్పడు జాతీయ ప్రభుత్వంతోబాటు అన్ని రాష్ట్రాలలోనుకూడా ప్రజా ప్రభుత్వాలు ఏర్పడతాయి. ఈవిధంగా కేంద్రప్రభుత్వం,రాష్ట్రప్రభుత్వాలు భారతదేశ ప్రజలకు బాధ్యతవహించి పనిచేస్తాయి; మిలిటరీ వ్యవహారాలలో వైస్రాయికి, ఇండియా సర్వసేనానికి, సంపూర్ణమైన అధికారం ఉంటుంది. కాని, మిలిటరీ విషయాలలోనసహితం సలహాలీయడానికిగాని, విమర్శలు చేయడానికిగాని, జాతీయ ప్రభుత్వానికి అవకాశం ఉండాలి. అంటే, రక్షణశాఖ జాతీయప్రభుత్వంయొక్క చేతుల్లో ఉంటుందన్నమాట. ఎందువల్లనంటే, దేశరక్షణవిషయంలో, జాతీయ ప్రభుత్వం శ్రద్ధవహించి పనిచేయవలసి యుంటుంది. పాలసీలను నిర్ణయించడంలో చాలా సహాయకారిగా వుంటుంది. భారతదేశంలో మిత్రసేనలు స్వేచ్ఛగా తమ కార్యకలాపాలను నిర్వహించుకోడానికి హక్కు, అవకాశం, ఉంటుంది. అట్టి హక్కు, అవకాశం, లేనిదే జపానును ఓడించడం దుర్లభమనే విషయం నాకు తెలుసు."

అయితే, భారతభూమిపై, మిత్రసేనలకు ఆయే ఖర్చుమాత్రం ఇండియా భరించదని గాంధీజీ స్పష్టంచేశారు.

(మిగతా 6 వ పేజీలో)

సదానంద్‌కు మహాత్ముని జవాబు

గాంధీమహాత్ముడు జిన్నాకు, వైస్రాయికి, తెలియజేసిన సందేశాలు సత్యాగ్రహ సిద్ధాంతానికి, దేశశ్రేయస్సుకు విరుద్ధమనీ; దేశాన్ని దౌర్జన్యంవైపు, అరాజకంవైపు తీసుకుపోతాయనీ, "ఫ్రీ ప్రెస్ జర్నల్" పత్రిక (బొంబాయి) సంపాదకుడైన సదానంద్ చేసిన ఆరోపణకు మహాత్ముడు యిలా జవాబు చెప్పారు :

"రాజాజీ గావించిన ప్రతిపాదనలు భారతదేశంయొక్క ఐక్యతకు అనుగుణ్యమైనట్టివే. నేను ప్రకటించిన అభిప్రాయం కాంగ్రెసు తీర్మానంయొక్క మూలంతో ఏకీభవిస్తుంది. వివిధజాతుల ప్రజలను బలవంతంగా కలిపియుంచడం అహింసా సిద్ధాంతానికి వ్యతిరేకం."

పేపరు కంట్రోలు ఆర్డరు ప్రెస్‌కార్మికులకు దెబ్బ

ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ యల్. భోగారావు యిలా ప్రకటిస్తున్నారు:

పేపరు కంట్రోలు (ఎకానమీ) ఆర్డినెన్సు వల్లసారస్వతం అచ్చువడటం నూటికి 70 వంతులు తగ్గిపోతుంది నూటికి 70 మంది ప్రెస్‌కార్మికులు నిరుద్యోగులవుతారు. అనేక ప్రెస్ యజమానులుకూడ ఈ వ్యాపారమును వదలి, వేరేవృత్తి చూచుకోవలసివుంటుంది. ప్రజానీకానికి విజ్ఞాన ప్రచారం కరువవుతుంది. కనుక దేశాన్ని విజ్ఞానశూన్యతనుండి కాపాడుటకు, పేపరు ఉత్పత్తిని అధికం చెయ్యాలి. అందుకు ప్రభుత్వం వెంటనే తగ్గు ఉత్పత్తి యెక్కువగునట్లు తగుచర్య తీసుకోవాలి. ఇతరదేశాలనుండి పేపరు దిగుమతి అయేందుకు రవాణా సౌకర్యాలు కలుగ చెయ్యాలి. ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రెస్‌వర్కర్సును నిరుద్యోగ పెనుభూతంనుండి కాపాడాలని కోరుచున్నాను. కార్మికులు, ఇతర ప్రజానీకమంతా, యీ ఆర్డినెన్సుకు అసమ్మతి తెలియజేస్తు ప్రభుత్వమునకు మహజర్లు పెట్టాలని కోరుచున్నాను.

ఈనాం రైతులకమిటీ రాయబారం

ఇటీవల వచ్చిన మద్రాసు హైకోర్టు తీర్పుల ఫలితంగా అనేకచోట్ల రైతులభూములను ఈనాందార్లు లాక్కుంటున్నారనీ, రెవిన్యూకోర్టులకొని నమ్మేరీవాజ్యాలను సివిల్ కోర్టులకు మార్చుటకై పిటీషన్లు పెట్టినారనీ, తెలియవచ్చినది. ఈబాధలు పడలేక కొంతమంది రైతులు ఈనాందార్లతో రాజీపడుతున్నట్లుకూడా తెలియవచ్చింది. ఈనాం రైతులకమిటీపక్షాన నేనున్నూ, శ్రీ కాట్రగడ్డ వెంకట నారాయణరావుగారు, ఎం. ఎల్. ఏ. యున్నూ, ది 11-7-44 న మద్రాసుప్రభుత్వం అడ్వైజరు సర్. హూడ్డుగారిని కలుసుకొని, ఈ విషయముల నన్నిటినీ తెలియజేశాము.

రైతులయొక్క అనాది సిద్ధమగు భూయిహక్కును కాపాడుటకై ఎస్టేట్సులాండు యాక్టును సవరణ చేయాలనీ, అనవరణ గతానికికూడా వర్తించునట్లు (Retrospective) చేయాలనీ కోరాము. అందుపై, మిక్కిలి సానుభూతితో విచారించెదననీ, త్వరలోనే ఇందు విషయమై ప్రకటన చేయగలమనీ, అడ్వైజరు తెలియజేశారు. కాబట్టి మనకున్న హక్కులను పోగొట్టుకొంటూ రాజీపడి సిమ్మటు విచారించుటకన్న, మనహక్కులను నిలబెట్టుకొనుటకై యింకనూ తీవ్రమగు ఆందోళనను జేసి, వెంటనే ఆక్టు సవరణ యగునట్లు చూడవలసియున్నది. ఇందుకై ఈనాంరైతులు పూనుకొని, కమిటికి సర్వవిధాల తోడ్పడ గోరుచున్నాను.

నండూరి ప్రసాదరావు

(కన్వీనరు)

ఆంధ్రదేశ ఈనాంరైతుల కమిటీ

10 వేలమంది చేనేతకార్మికులు నిరాధారులైనారు

చీరాలోను, దాని సమీప గ్రామాంలోను సుమారు 3500 చేనేత మగ్గాలు మూలపడ్డాయి. వాటిమీద సుమారు 10 వేంమంది పనిచేస్తూ వుంటారు. మార్కెటులో నూలు కానరాకుండాపోయింది. 60, 80 నెంబరు నూలు మార్కెటులో అనుపడదు. 40 నెంబరు నూలు దొంగమార్కెటులో విపరీతమైన ధరలకుగాని దొరుకుటలేదు. అందువల్ల వీటిమీద ఆధారపడే కార్మికులు యిప్పుడు నిరాహారులుగా వున్నారు. చేనేత కార్మికులకు నూలు అందుబాటులో వుండే లాగు చిల్లరదుకాణాలద్వారా విక్రియం జరిగేటట్లు ప్రభుత్వానికారులు తగుచర్య తీసుకోవాలి.

చిలకలూరిపేట చేనేతకార్మికుల దెప్యుటేషను

చిలకలూరిపేట చేనేత కార్మికసంఘ అధ్యక్షకార్యదర్శులు 50 మంది కార్మికులతో రెవిన్యూడివిజనల్ ఆఫీసరువద్దకు డెప్యుటేషన్ వెళ్లారు. రాత్రులందు పనిచేయుటకు మగ్గానికి 1 కాయ కిరసనాయిలు: పరుగుకు గంజినిమిత్తం అదనంగా మగ్గానికి 15 నూవిల్లబియ్యం కావాలని ఒకమహజరును. 104 మంది సంతకాలతో రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు యిచ్చారు. వారు కిరసనాయిలు గ్రామంలో స్టాకు చూసి యిప్పిస్తామని, గ్రామ అహార కమిటీచేత సిఫార్సుచేయించి ఆ మహజరు పంపితే బియ్యంకూడ యిస్తామని, అన్నారు.

రాజాంపేట చేనేతకార్మికులుకూడ దొంగ మార్కెటు బాధ పడలేక, తన్నివారణకై తీవ్రమైన ఆందోళన జరుపుతున్నారు.

నరసరావుపేట కార్మికులకు రేషనింగు

నరసరావుపేటలో రేషనింగు అమలు జరుగుతున్నది. అక్కడ పనిచేయు ముఠా, లాగుడుబండ్ల, కార్మికులు చుట్టుప్రక్కల గ్రామాలనుండి వచ్చి పనిచేస్తూ వుంటారు. ముఠా, లాగుడుబండ్ల కార్మికులు సంఘంగా యేర్పడ్డారు. ఇక్కడ పనిచేయుచూ ఇతరగ్రామాలలోనివసించు కార్మికులక్కూడ రేషనింగ్ అమలుజరపాలని కోరుచూ అధికారులతో మాట్లాడుటకు ఒకకమిటీని ఏర్పరచుకొన్నారు.

పేపరుమిల్లులో యజమానుల అక్రమచర్యల విచారణ

రాజమండ్రి ఆంధ్రాపేపరుమిల్లు ప్రొటెక్షన్ రిపోర్టులనుగూర్చి ప్రభుత్వం విచారణ చేసింది. ఆ రిపోర్టులలో లెక్కలు సరిగా లేవని 4 గురు కార్మికులు సాక్ష్యంయిచ్చారు. అందుకు మేనేజరుమండివరి అకార్మికులనిరికి పుద్యావన చెప్పారు. కార్మికసంఘ ఆందోళన ఫలితంగా రాజమండ్రి సబ్‌కలెక్టరు 10-7-44 వ విచారణచేసి, రెండుమూడు రోజులలో యీవలుగురు కార్మికులను పనులలోకి తీసుకోవలెనని తెలియచేశారు. కాని యూనియన్ కార్యనిర్వాహకసభ్యులను యిద్దరిని యజమానులు పనిలోనుండి తొలగించినందుకు విచారణైనా జరుపలేదు.

జీతాలలో మినహాయింపుల రద్దు

రాజమండ్రి అల్యూమినియం కంపెనీలలో పనివారలు కంట్రాక్టు పద్ధతిపై పని చేస్తారు. పని కవసరమైన సామగ్రి యజమానులే సప్లయి చేస్తారు చాలాకంపెనీలలో. కాని మూడుపెద్దకంపెనీల్లోను, వాటి 15 అనుబంధ చిన్నకంపెనీల్లోను అలుప్పులను కార్మికులమీదే రుద్దుతున్నారు షాహుకార్లు. కార్మికుల జీతాలలోనుండి యీఖర్చులు మినహాయిస్తున్నారు.

4 నెలలమంది కార్మికులు యీ అన్యాయాన్ని తొలగించమని యజమానులను కోరుతూ వచ్చారు. కాని షాహుకార్లు కార్మికుల కోర్కెను పెడచెవిని పెట్టారు. జులై 2 వ తేదీన 60 మంది కార్మికులు పని మానేశారు. 9 వ తేదీన యూనియన్ అధ్యక్షులు అల్యూమినియం వర్తక సంఘ అధ్యక్షుని వద్దకు రాయబారం వెళ్ళారు. ప్రస్తుతం పనిఖర్చులకై జరుగుతున్న మినహాయింపులన్నీ రద్దుచేయుటకు షాహుకార్ల తరపున వర్తక సంఘాధ్యక్షులు అంగీకరించారు. 60 మంది పనివారూ తిరిగి పనులలో ప్రవేశించారు.

★ పుస్తక పరిచయం

"సోవియట్ రష్యాలో"

రచన: శ్రీ కొత్తపల్లి సుబ్బరామయ్య

ప్రచురణ:

సంస్కృతిగ్రంథమండలి, మద్రాసు.

77 పేజీలు: వెల: 8 అణాలు

★

"అది రష్యా"

అనువాదం: శ్రీ విద్వాన్ విశ్వం

ప్రచురణ: నవ్యసాహిత్యమాల,

అనంతపురం.

34 పేజీలు: వెల 4 అణాలు.

సోవియట్ సేనలు నాజీలను తరిమితరిమి కొడుతూ, తమ మాతృదేశాన్ని రక్షించుకోవడంలో చూపే ధైర్యసాహసాలు ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచివేశాయి. ఇంత శక్తి రెడార్మీకి ఎక్కడ్నించి వచ్చింది? అని ప్రతి స్వాతంత్ర్య పిపాసి కుతూహలంతో అడుగుతున్నారు. ఈ ప్రశ్నకు పై రెండు పుస్తకాలు సమాధానమిస్తున్నాయి. మొదటిది డి. ఎన్. ప్రిట్ రచించిన "ది హెరిటేజ్ వుయ్ ఎక్లెయిమ్" అను కరపత్రానికి అనువాదం.

సోవియట్ ప్రజలు 25 సంవత్సరాల సోషలిస్టు నిర్మాణంతో పొందిన అభివృద్ధి పై రెండు పుస్తకాలలో క్లుప్తంగా వివరింపబడింది. జార్ చక్రవర్తికాలంలో బానిసలుగా జీవించిన వివిధజాతుల ప్రజలను సోవియట్ ప్రభుత్వం సామ్రాజ్యవాదంనుండి విముక్తి చేసి, వారందరికి స్వాతంత్ర్యం, సమానత్వం కలుగజేసింది. ప్రిట్ "అన్ని జాతులను—యజమానులు, బానిసలు అని లేకుండా—సంపూర్ణ సమానస్థితిలో ఉంచాలి. ప్రత్యక్ష ఆచరణలో సమానస్థాయిని చేకూర్చవలెను. దీన్ని సోవియట్ ప్రజలు నిజాయితీగా, మెలకువగా, సక్రమంగా, ధర్మదృష్టితో నెరవేర్చినారు. ఇందుకు వారికొచ్చిన ప్రతిఫలం ఏమంటే, వివిధజాతులతో నిండిన రాజ్యమీనాడు యుద్ధవిషమ పరీక్షలో ఏఇతర దేశంకన్నా ఐకమత్యంగా, అన్యోన్యంగా ఉన్నట్లునిర్ధారణవుతోంది" అని వ్రాస్తున్నారు.

"సోవియట్ రష్యాలో" అను పుస్తకంలో పొరపాట్లు దొర్లాయి. ఉదాహరణకు 57 వ పేజీ చివరిపేరాలో "సోవియట్ల ఆశయాలన్నీ ఒక్కమాటు భగ్నంచేయబడ్డవి. ప్రపంచంలో శాంతిస్థాపనకై సోవియట్లు చేసిన ప్రయత్నాలన్నీ 20-6-41 వ జర్మనీ సోవియట్లపై జరిపిన దాడితో ధ్వంసమైనవి" అని వుంది. మొదటికోజుల్లో కొందరు ఇలాగేభావించారు. కాని, నేడో! కమ్యూనిస్టులు మిరుమిట్లు గొల్పే విజయపరంపరలతో రెడార్మీ ముందుకు సాగిపోతూంది. సోవియట్ ఆశయాలు ప్రపంచంలో నానాటికి ప్రముఖస్థానాన్ని సంపాదించుకొంటున్నాయి. 11 వ పేజీ చివరి పేరాలో రచయిత "ఎలాగైతేనేమి, రష్యా మళ్లా జారులనాటివలె తనప్రధానస్థానాన్ని యూరప్ రాజకీయాలలో ఆక్రమించగల్గింది." అంటూ సోవియట్ రష్యాను జర్మనీతోపాటు దురాక్రమణదేశంగా చిత్రించారు. పోలిష్, ఉక్రెయిన్, బైలోరష్యాలలో నివసించే అత్యధిక సంఖ్య ప్రజలతో ప్రజాప్రతినిధి పరిషత్తు ద్వారా సోవియట్ రాజ్యాంగాన్ని స్వీకరించారు. ఈ పద్ధతి, జార్ చక్రవర్తి యొక్క నిరంకుశపరిపాలనకు, పోలిక తీసుకురావటం సరికాదు.

ఈ పొరపాట్లు తప్పితే, సోవియట్ ను గురించి తెలిసికొనగోరేవారికి యీ పుస్తకం ఉపయోగపడుతుంది.

రైతు సమస్యలు

గ్రామ సౌకర్యాలకై ప్రజలచొరవ

నూజివీడు తాలూకాలో ఆకిరిపల్లి దేవస్థానానికి చెందినయీనాంగ్రామం వల్లమాను. ఆగ్రామంలో చెరువుకు సరియైన మరమ్మతులేక, ప్రతిసంవత్సరం పంట నష్టపడుతోంది. రైతులెన్నిసార్లు మొరపెట్టుకున్నా, దేవస్థానం ఆఫీసరు చెరువును మరమ్మతు చేయించలేదు. అందువల్ల రైతులు చెరువుక్రింద భూములలో వరిపంటకు బదులు వేరుశనగ వేయుటకు నిశ్చయించుకున్నారు.

ఈపరిస్థితుల్లో తాలూకా రైతుసంఘకార్యదర్శి అక్కినేని గోపాలకృష్ణయ్యగారు వల్లమాను గ్రామరైతులందరినీ సమావేశపరచి, ప్రస్తుతం దేశంలో తాండవ మాడుతూన్న ఆహారపదార్థాల కరువును గురించి, ఏగ్రామానికి ఆగ్రామం స్వయం పోషకంగా ఉండవలసిన అవసరాన్ని గురించి, ఉపన్యసించారు, రైతులు-కూలీలు కలిసి చెరువు మరమ్మతుకు పూనుకోవలసిందని హెచ్చరించారు.

వెంటనే గ్రామరైతుసంఘ యాజమాన్యాన దేవస్థానం ఆఫీసరువద్ద కొక రాయబారవర్గం వెళ్లింది. అధికాహారోత్పత్తియొక్క ప్రాధాన్యతను వివరించి చెప్పారు. చెరువుమరమ్మతుకు రు. 1000 మంజూరు చేయవలసిందని కోరారు. కాని, ఆఫీసరు మరమ్మతుకు ప్రస్తుతం డబ్బులేదని మొదట నిరాకరించారు. తరువాత, ఖర్చులోసగం మాత్రం యిస్తామన్నారు. అదైనా మరమ్మతు పూర్తి అయాక ఆలోచించి చెప్తానన్నారు. చివరకు, చెరువు తాలూకు భూమి మెరక హద్దులోనిది కాబట్టి మరమ్మతు చేయుటకు హక్కులేదని అవాలు చెప్పారు. ఈ వైఖరిచూచి రైతులు ఆశ్చర్యపోయారు, కాని నిరాశచెందక, తిరిగి సమావేశమయారు. దేవస్థానం ఆఫీసరు కలిసిరాకపోయినా, రైతులే స్వయంగా యకరం 13 రు. 10 లు చొప్పున చందాలు వేసుకొని మరమ్మతు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. పని ప్రారంభమైంది. రు. 500 లు పని అయేసరికి దేవస్థానం ఆఫీసరు చెరువు వద్దకువచ్చి—

"మీ రైతులు - కూలీలు సమిష్టిగా యింత పెద్దపనికి పూనుకోగల్గుతారని నేనెన్నడూ ఊహించి యుండలేదు. మిమ్మల్నందరినీ ఒకటిగా తీసుకువచ్చి నడుపుతూన్న రైతుసంఘకృషి ప్రశంసనీయమైనది."

అని కొనియాడారు. తానుకూడా రు. 500 యిస్తానని వాగ్దానంచేసి, వెనువెంటనే రు. 250 యిచ్చారు. రైతులు తమ సంఘశక్తియొక్క ప్రభావాన్ని స్వయంగాచూచి, ఆనందించారు.

మొత్తం మట్టిపనికి రు. 778-2-6 అయినది. ఈ మరమ్మతు ఫలితంగా 60 పుట్ల ధాన్యం అదనంగా పండుతుంది. కూలీలకు చెరువుక్రింద భూములు లేనప్పటికి, మామూలు రేట్లకంటె తక్కువరేట్లకు పనిచేశారు. ఏగ్రామానికి కావలసిన అహారపదార్థాలు ఆగ్రామంలోనే పండించుకొంటూ, యితర గ్రామాలపై ఆధారపడకుండా ఉండడంవల్ల, తమకుకూడా ఉపయోగమేనను విషయాన్ని వారు గుర్తించారు.

అల్లీనగరంలో రైతులు నీటికరువును పరిష్కరించుకున్నారు

అల్లీనగరం హైదరాబాద్ సంస్థానంలో మధిరపట్టణానికి 4 మైళ్ళదూరంలో ఉంది. ఈగ్రామంలో 2 సంవత్సరాలనుండి బావులన్నీ ఎండిపోవడంవల్ల, గ్రామానికి రెండు మైళ్ళ దూరంలోవున్న వైరానదినుండి కుండలు, పీపాలు వేసుకొని, మంచినీళ్ల తెచ్చుకొంటున్నారు. ఇందువల్ల వ్యవసాయ పనులకు ఎడ్లు దొరకడంలేదు. వేసవిలో పనులన్నీ కుంటుపడుతున్నాయి.

పూర్వం గ్రామానికి పడమరవైపున ఒక పెద్ద చెరువు ఉండేది. దానికట్ట సరియైన స్థితిలో ఉన్నంతకాలము బావులకు సమృద్ధిగా నీరు వచ్చేది. కాని, 10 సంవత్సరాలక్రితం కట్టతెగిపోయి, గ్రామానికంతకూ నీటికరువు, వ్యవసాయ కొరత, ఏర్పడింది. చెరువుకు మరమ్మతు చేయించవలసిందని రైతులు నైజాం ప్రభుత్వాన్ని కోరారు. కాని, ఫలితం కనపడలేదు.

ఈసమస్యను పరిష్కరించడానికి ఆంధ్ర మహాసభ కార్యకర్తలు రైతులందరినీసమీకరించారు. సుమారు రు. 1000 చందాలుగా వసూలు చేశారు. స్వయంగా తట్టలు, పారలు, పలుగులు తీసుకొని, యితర కూలీలతోబాటు చెరువు మరమ్మతుకు పూనుకున్నారు. గ్రామస్థులంతా వారికి తోడ్పడ్డారు. 80 సంవత్సరాలవృద్ధు, వానిరెడ్డి హనుమయ్యగారు, ఉత్సాహం పట్టలేక తవ్వుపని ప్రారంభించారు. పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయుడు 80 మంది పిల్లలను వెంటబెట్టుకొనివచ్చి గ్రామస్థులతో సహకారం చేశారు. పిల్లలు, పెద్దలు, సుమారు 150 మంది తవ్వుపనిలో పాల్గొని పనిచేశారు. సూర్యదేవర చలపతిరావుగారు, వానిరెడ్డి సత్యనారాయణగారు, వానిరెడ్డి సూర్యనారాయణగారు, పట్టికొండ నాగేశ్వరరావుగారు, దావ రామకృష్ణయ్యగారు మొదటి నుంచి చివరవరకు విశ్రాంతిలేకుండా పనిచేశారు.

కట్ట పూర్తిఅయేసరికి వర్షంకురిసి, చెరువు నిండింది. బావులలోనికి నీరు సమృద్ధిగా వచ్చింది. ఇప్పుడు గ్రామస్థులు యీ బావులనుండే నీరు తెచ్చుకొంటున్నారు.

ఆహారసమస్యా పరిష్కారానికి రాష్ట్ర రైతుసంఘం చూపేమార్గం

ది 8-7-44 వ అనంతపురంలో ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గసమావేశం కడియాం గోపాలరావుగారి అధ్యక్షతను జరిగింది.

రాయలసీమలోని అహారపరిస్థితిని వివరంగా తెలిసికొనుటకు, వెంటనే ఆచరణలోకి తీసుకురావడానికి, సాధ్యమైన మైనర్ ప్రాజెక్టులు, చెరువులమరమ్మతులవిషయమై ఆలోచించుటకు రాయలసీమ పెద్దలుకూడా ఆహ్వానించబడ్డారు. కర్నూలు జిల్లానుంచి కాంగ్రెసు ప్రముఖులైన శ్రీ కె పా సుబ్రహ్మణ్య శర్మగారు, తొమ్మండ్ర లక్ష్మీనరసయ్యగార్లు వచ్చారు, అనంతపురం జిల్లానుంచి శ్రీ కె. వి. నాగిరెడ్డి, జి. వెంకటరెడ్డి, వల్లూరి రామారావు, చెంగల్వరాయచెట్టిగారలు (కాంగ్రెసు) రావుసాహెబ్ శ్రీనివాసులుగారు, జిల్లా ముస్లింలీగ్ కార్యదర్శి డాక్టరు ఆలంగారు, మధ్యాహ్నసమావేశమునకువచ్చారు. రాయలసీమలోని ఆహార పరిస్థితినిగురించి, వెంటనే అమలులోనికి తేవడానికి ప్రయత్నించవలసిన ప్రాజెక్టులను గురించి, చెరువుల మరమ్మతులను గురించి, ప్రభుత్వం మెట్టధాన్యములు (జొన్న, కొఱ్ఱ, సజ్జ, రాగి) వసూలుచేయడానికి పెట్టినస్కీముపై తమ సలహాలను యిచ్చారు.

తరువాత జరిగిన కార్యవర్గసభలో ఈ క్రింది ముఖ్యమైన తీర్మానము చేయబడ్డది.

1. ఆహారసమస్యను పరిష్కరించుటకు, కరువుప్రాంతాలకు సక్రమముగా బియ్యం సప్లయిచేయుటకు ప్రభుత్వమే కంట్రోలు ధరలకు ధాన్యములనుకొని విల్వచేయాలనీ, కమాండీరు చేయునప్పుడు కుటుంబ ఖర్చులకు, వ్యవసాయ ఖర్చులకు, గ్రామానవరాలకు సరిపోను వదలి మిగతా ధాన్యమునే కమాండీరు చేయాలనీ; వడ్లధర బస్తా 18 రు 11-0-0 నిర్ణయించాలనీ, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము ప్రభుత్వమునకు ఎన్నడో సూచించింది.

ప్రభుత్వం వడ్లకు నిర్ణయించినధర అంగీకార యోగ్యముగా లేదు. ప్రభుత్వం నిర్ణయించిన బియ్యపుధరనుబట్టి సంచి, రవాణా ఖర్చులు ఏమీలేకుండా రైతుకు పురివద్దనే బస్తా రు 11-0-0 ఇవ్వవచ్చును. బియ్యం దిగుబడిని గుర్తించుటకై కొన్ని మిల్లులలో బియ్యమును ఆడించి ప్రభుత్వము పరీక్షించుచున్నది. ఈ పరీక్షలకు రైతు ప్రతినిధులను ఆహ్వానించుచున్నది. కాని క్రొత్త మెకానిక్కులను రానీయకుండా, తమ మెకానిక్కులతో మిల్లు నాడించి మిల్లు యజమానులు తక్కువ దిగుబడిని చూపెంచారని, సరిగా ఆడించినచో 100 కి 73 వరకు దిగుబడి వస్తుందనీ, ఈకమిటీ అంతిమముగా తెలియజేయుచున్నది.

రాష్ట్రప్రభుత్వం వడ్లధరబస్తా రు. 10-6-0 నిర్ణయించింది. జిల్లా కలెక్టర్లు తమ కిచ్చిన అధికారమును పురస్కరించుకొని, ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరుజిల్లాలలోధాన్యపు ధరలను నిర్ణయిస్తూ సంచిధర, రవాణా, ఇతరఖర్చులను ధాన్యపు ధరలో కలిపారు. ఈవిధమైన రెండుధరలు లేకుండాను, సంచి మొదలగు ఇతరఖర్చులతో నిమిత్తము లేకుండా బస్తా 18 రు. 11-0-0ధర నిర్ణయించాలి.

ధాన్యము-కమాండీరు-చేయుటలో ధాన్యం కొనుగోలు అధికారులకూ, రివెన్యూ అధికారులకూ మధ్య సమన్వయం [illegible] వల్ల అనేక అవకతవకలు జరుగుచున్నవి. కొన్ని ప్రాంతములలో స్థానికావసరాలను గుర్తించకుండా రిక్విజిషన్ చేయటం జరుగుతోంది. జిల్లాలోని అవసరాలకై రివెన్యూ అధికారులకు ధాన్యం కావలసినపుడు కొనుగోలు ఆఫీసరు రిక్విజిషన్ చేసినట్లు [illegible] మిల్లుయజమానులు తప్పుకుంటున్నారు. అదే సమయములో దొంగ మార్కెట్టులో బియ్యము అమ్ముతున్నారు. వరిమిల్లు [illegible] వచ్చిన కో-ఆపరేటివ్ స్టోర్సుకుకూడా [illegible] కంట్రోలురేటుకు బియ్యమును అమ్మక, [illegible] లేదనిచెప్పుచూ, ఎక్కువధర పెట్టితే [illegible] చున్నారు. కొనుగోలుఅధికారులకు-రివెన్యూ అధికారులకూ సమన్వయములేకపోవటం [illegible] ఈ స్కీములు జయప్రదము చేయుటకు [illegible] సంస్థల, రైతుల, సహకారమును [illegible] కుండా వ్యాపారస్థులపై ఆధారపడుటవల్ల [illegible] స్కీము ఆచరణలో తలక్రిందులౌతున్నది.

ప్రభుత్వం మెట్టధాన్యములను సేకరించుటలో అన్ని ప్రాంతాలలోను ఒకస్లాబు [illegible] లంబిస్తుంది. మునగాల, అనంతపురం మొ॥ కొన్ని తాలూకాలోని భూములు యకరం 1కి బస్తాకూడా పండవు. అక్కడి రైతులు చాల బాధపడుచున్నారు. అక్కడ 15 యకరముల పైబడినుండి యకరకు [illegible] మణుగుల చొప్పున వసూలు చేయాలి. ఈ సంవత్సరము ఇప్పటికే ధాన్యము అమ్మివేసుకున్న రైతులనుండి ముందుసంవత్సరము యకరకు [illegible] మణుగులు చొప్పున ఇవ్వమనుట అన్యాయము. దీనికి ఈ కమిటీ ఆక్షేపించుచున్నది.

కాబట్టి ఆహారసమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం క్రిందిపనులు చేయవలసిందని ఈ కమిటీ కోరుచున్నది:

1. వడ్లకు సివిల్ సప్లయివారిధర మేటుగను రెవిన్యూ డిపార్టుమెంటువారిధర వేరుగా నుండరాదు. వడ్లకు సంచిధర, రవాణా మొదలగు ఇతరఖర్చులతో నిమిత్తములేకుండా రైతు వద్దనే బస్తా 18 రు. 11-0-0 ల ధర నిర్ణయించాలి.

2. ధాన్యము కొనుగోలు అధికారులు, రెవెన్యూఅధికారుల మధ్య సహకార ముండాలి.

3. కో-ఆపరేటివ్‌స్టోర్సుకుమిల్లుయజమానులు బియ్యమును కంట్రోలు ధరలకే అమ్మునట్లు చూడాలి.

4. రైతులు తమ ధాన్యమును బియ్యం ఆడించి ఇవ్వదలచుకుంటే వారికి దగ్గరలో వున్న మిల్లులో మిల్లింగు సౌకర్యాలు కలుగజేయాలి.

5. మెట్టధాన్యముల సేకరణలో ఈసంవత్సరము ఇప్పటికే అమ్మివేసుకొన్న వారినుండి వచ్చేసంవత్సరము యకరకు 2 మణుగులు వసూలుచేయరాదు. తక్కువ పంట పండు బీదనేలలైన మునగాల ప్రాంతములోను; అనంతపురంజిల్లాలో కళ్యాణదుర్గం, ధర్మవరం, మడకశిర తాలూకాలు మున్నగు ప్రాంతములలోను, 15 యకరముల పైబడి నుండి యకరకు 1 మణుగు చొప్పున వసూలు చేయాలి. ఈ స్లాబును ఈ సంవత్సరమే అమలులోనికి తేవాలి.

6. రాష్ట్ర ఆహారకౌన్సిల్‌లో రైతులకు ప్రాతినిధ్యం వహించుటకుగాని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రతినిధిని కోఆప్టు చేసుకోవాలి.

(1వ పేజీ తరువాయి)

"జాతీయ ప్రభుత్వం దేశరక్షణకు కృషి చేస్తుంది"

కాంగ్రెసు - జాతీయప్రభుత్వం

"జాతీయ ప్రభుత్వం స్థాపించబడితే, అందులో పాల్గొనవలసిందని మీరు కాంగ్రెసుకు సలహాయిస్తారా?" అని నేను ప్రశ్నించాను.

అట్టి సలహా తప్పక యిస్తానని గాంధీజీ అంగీకరించారు.

"అంటే, జాతీయ ప్రభుత్వం స్థాపించబడినదాకా కాంగ్రెసు అందులో పాల్గొని, యుద్ధకృషికి తోడ్పడుతుందన్న మాట. అప్పుడు మీరేమిచేస్తారు?" అని నేనడిగాను.

దీనికి గాంధీజీ యిలా జవాబు చెప్పారు: "నేనెప్పుడూ శాంతినే అపేక్షిస్తాను. సంపూర్ణ స్వాతంత్ర్యం తప్పకుండాలభిస్తుందనేనమ్మకం చిక్కినవాడు. నేను బహుశా కాంగ్రెసుకు సలహాదారుగా ఉండను. నేను యుద్ధాలన్నింటికి వ్యతిరేకిణ్ణికాబట్టి, దూరంగా నిలబడి ఉండవలసివస్తుంది. కాని జాతీయప్రభుత్వాన్నిగాని, కాంగ్రెసునుగాని, నేను ప్రతిఘటించను. భారతదేశంలో యేర్పడబోయే సాధారణ జీవితవిధానాన్ని నేను ఆటంకపరచను. ఇదే నేనీయగల సహకారం. ప్రపంచంలో శాంతిస్థాపనకొరకు భారతీయులంతా నిలబడాలని నా వాంఛ. అట్టికోరిక సఫలంకావడానికే నేను పనిచేస్తూవుంటాను. అవిధంగా ప్రపంచంలో సర్వమానవ సౌభ్రాతృత్వం ఏర్పడేటందుకు మార్గం సరిచేస్తాను. జాతిభేదంగాని, రంగుభేదంగాని, ప్రపంచంలో ఎక్కడా ఉండకూడదని నా అభిమతం."

సంఘర్షణ వస్తే?

"సివిల్ అధికారవర్గానికి, మిలిటరీ అధికారవర్గానికి, మధ్య ఎప్పుడైనా సంఘర్షణ జరుగుతుందనుకోండి. అప్పుడా సమస్య ఎలా పరిష్కరించబడాలి? ఉదాహరణకు, సివిల్ అధికారులు 3 వేల టన్నుల అహారపదార్థాల రవాణాకు ఒక రైల్వేమార్గాన్ని ఉపయోగించ దలచుకున్నారనుకుందాం. అదే రైల్వేమార్గాన్ని మిలిటరీ అధికారులు మందుగుండు సామానుయొక్క రవాణాకు ఉపయోగించ దలచుకుంటే, మీరిచ్చేసలహా ఏమిటి?" అని నేను గాంధీజీని ప్రశ్నించాను.

ఆయన యిలా జవాబు చెప్పారు: "ఇదివరలో మీకు చెప్పినట్లు, నేనట్టి విషయాలలో సలహా యివ్వవలసిన అవసరం ఉండదు. కాని, యివ్వవలసివస్తే, మిలిటరీ అధికారులకే ప్రాధాన్యత యివ్వమని చెబుతాను. కాని, మిలిటరీ అధికారులు కొన్ని కొన్ని స్థలాలను నేలమట్టం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా యుద్ధచర్యలు కొనసాగిస్తున్నారు. వెంటనే వాటిని అపుచేయవలసిందని నేను ఎలుగెత్తి కేకవేస్తాను. కాని, విషయం ఏమంటే, అన్యోన్య విశ్వాసం ఉన్నప్పుడు అట్టి సమస్యలు బయల్దేరవు. ఒకవేళ బయల్దేరినా, సులభంగా వాటిని పరిష్కరించవచ్చు. అట్టి అన్యోన్య విశ్వాసం లేనప్పుడు నేనెట్టి పనిని చేయజాలను; మిత్రరాజ్యాల విజయంకొరకు కృషిచేయలేను. విశ్వాసం ఉన్నప్పుడు సులభంగా రాజీ జరుగుతుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రూఢి అయినప్పుడు ఆసియాఖండవాసులకు, యింకా యితర పీడిత ప్రజలకు చక్కని ఆశాజ్యోతి వెలుగుతూ కనపడుతుంది. ఉదాహరణకు, యీ రోజున నీగ్రోలు తమకు స్వాతంత్ర్యం లభిస్తుందనే ఆశతోలేరు. కాని, ఎప్పుడైతే భారతదేశ స్వాతంత్ర్యం రూఢి అవుతుందో, అప్పుడు వారంతా ఉత్సాహంతో ముందుకొస్తారు."

గాంధీజీని నేనీ క్రిందివిధంగా ఆఖరుప్రశ్న వేశాను: "అయితే, హిందూ - ముస్లిం విభేదాలను గురించి యేమంటారు?"

దీనికి గాంధీజీ జవాబు చెబుతూ, బ్రిటిష్ ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యంవరు ద్వేష్యమేఅయితే, సమస్యను పరిష్కరించడంలో ఎట్టిచిక్కులూ ఉండవని తెలియజేశారు. ఆయన యీక్రింది మాటలతో ఇంటర్వ్యూను ముగించారు: "వ్యక్తిగతంగా వైస్రాయి ఎట్టి ఉద్దేశాలతో ఉన్నప్పటికి, రాజకీయ సమస్యలవిషయంలో ఆయన కెట్టినిజమైన అధికారంలేదని మాలో చాలామందియొక్కఅభిప్రాయం. రాజీజరగాలని చర్చిల్ (బ్రిటిష్ ప్రధాని) కోరడంలేదు. చర్చిల్ చెప్పినమాటలే నిజమైతే, అతను నన్ను అణచివేయాలని వాంఛిస్తున్నాడు. పత్రికలలో ప్రచురింపబడ్డ రిపోర్టును ఆయన నేటివరకు వ్యతిరేకించలేదు. కాని, ప్రపంచంలో యెవ్వరూ సత్యాగ్రహినిఅణచజాలరు. ఈవిషయం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. చర్చిల్ కుమాత్రం విచారం కలిగిస్తుంది. ఎందువల్లనంటే, ప్రతి సత్యాగ్రహి తన దేహాన్ని యిష్టపూర్వకంగా త్యజించి, ఆత్మను విముక్తి గావించుకొంటాడు."

గాంధీజీ ప్రకటన

ఇంటర్వ్యూ పూర్తిఅయాక గాంధీజీ ఒక ప్రకటన గావించారు. అందులో, తాను పై బ్రిటిష్ విలేఖరితో ప్రసంగించినంతసేపూ యిచ్చినవి వ్యక్తిగతమైన అభిప్రాయాలేగాని, కాంగ్రెసు యొక్క అభిప్రాయాలు కావనీ, ఏవిధంగాను కాంగ్రెసును యిముడ్చలేదనీ, నొక్కి చెప్పినట్లు స్పష్టంచేశారు. ఆయన యిలా తెలియజేస్తున్నారు:

"వర్కింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను నేనెంతవరకు ప్రాతినిధ్యం వహించగలనో చెప్పలేను. హిందూ-ముస్లిం ఐక్యతకై నేనంగీకరించిన షరతుల విషయం ఏమంటే వాటికి పైరెండు ప్రకటనలకూ ఎట్టి సంబంధంలేదు. వాటివిషయంలో నేనొకహిందువుగా మాట్లాడలేదు. భారతీయుని హోదాతో మాట్లాడాను. నేను ఎల్లప్పుడూ భారతీయుణ్ణే. నేను హిందూమతానికి చెందినవాణ్ణే అయినప్పటికీ, అందులో అన్నిమతాలకు స్థానముందని నా అభిప్రాయం. కాబట్టి, హిందువుల ప్రతినిధిగా మాట్లాడ్డానికి నాకెట్టి హక్కులేదు. ప్రజల మనోభావాలు నాలో చక్కగా ప్రతిబింబిస్తాయనీ, ప్రజలు నన్ను చటుక్కున అర్థంచేసుకోగలరనే విషయంమాత్రం నిజం. దీనినెవరూ కాదనజాలరు. అయితే, నేను నావాదనను యీ విషయంపై ఆధారపడి చేయలేను."

★

అతడుచేసిన నేరం ఏమిటి?

విద్యార్థుల హక్కులను, విద్యాలయాలను కాపాడటానికి విద్యార్థిసంఘాలు కృషిచేస్తున్నాయి. బెంగాల్-రాయలసీమ-మలబారు-ఒరిస్సా క్షామ నివారణకు విద్యార్థులుచేసిన కృషి ప్రశంసనీయంగావుంది. విద్యార్థుల ఆదర్శ దేశసేవ సరోజినీదేవి, బి. సి. రాయ్ వంటి దేశభక్తుల ప్రశంసలను చూరగొన్నది.

అలాంటి విద్యార్థి సంఘాలపై కొందరిటీవల దండయాత్ర ప్రారంభించారు. ఉరవకొండ విద్యార్థిసంఘం (అనంతపురంజిల్లా) విద్యార్థుల సౌకర్యాలకోసం కృషిచేసి జిల్లాలోకల్ల ప్రథమబహుమతిని పొందింది. విద్యార్థులకు కిరోసిన్ సప్లయి, డిటెన్షన్లమంది తప్పించడం, ఆటలపాటల పోటీలతో విజ్ఞానాభివృద్ధిచేయడం - మొదలగు పనులు గావించింది.

గతసంవత్సరం ఉరవకొండ విద్యార్థిసంఘానికి కార్యదర్శిగా ఉండి ఆదర్శప్రాయంగా కృషిచేసిన పి. హనుమంతరెడ్డి అనే విద్యార్థిని హెడ్ మాస్టరుగారు స్కూలులో చేర్చుకొన నిరాకరించారు. ఈ విద్యార్థి వ్యక్తిగత నడవడికలోగాని, చదువులోగాని ఆదర్శప్రాయంగా ఉంది. తోటివిద్యార్థులనుకూడ బాగా చదివించి అభివృద్ధిచేయ కృషిచేశారు. విద్యార్థి సంఘంలో చేరనని వ్రాయించుకొనిగాని, ఆ విద్యార్థిని స్కూలులో చేర్చుకోలేదు. అప్పటికీ తృప్తి తీరక హాస్టలులో చేర్చుకొన నిరాకరించారు. పైవిద్యార్థి బీదవిద్యార్థి అవుటవల్ల హాస్టల్ విద్యార్థులే ఇదివరకు అయన భోజనఖర్చులు భరించుకుంటూ ఉండేవారు. ఈ సంవత్సరం కూడా అలాగే చేస్తామని హాస్టల్ విద్యార్థులు రెండుసార్లు హెడ్మాస్టరుగారికి విన్నవించుకొంటే, ట్రాన్ఫర్ సర్టిఫికెట్టు ఇస్తానని హెడ్మాస్టరుగారు బెదరించారు.

హెడ్మాస్టరుగారీ వైఖరి ఎందుకు అవలంబించారో అర్థంకావడంలేదు. ఉపాధ్యాయులమీద కత్తికట్టడమే పనిగా విద్యార్థులెప్పుడూ పనిచెయడంలేదు. పైగా కృష్ణా గుంటూరు జిల్లాలో ప్రాథమిక విద్యాలయాలు మూసివేసినప్పుడు, వాటిని తెరవాలనీ, తిరిగి ఉపాధ్యాయులకు పనికల్పించాలనీ, విద్యార్థులు అందోళన చేశారు. అవిధంగానే హిందీ తరగతులు, కొన్నిగ్రూపులు తీసివేసినప్పుడు వాటిని తీసివేయరాదనీ, వాటికి సంబంధించిన అధ్యాపకులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించవలసిందనీ, అందోళన చేస్తున్నారు.

ఈ విషయాలన్నీ గుర్తుంచుకొని ఉరవకొండ హైస్కూలు హెడ్మాస్టరుగారు విద్యార్థిపై విధించిన కఠిననిర్బంధాలను తొలగించి, హాస్టలులో చేర్చుకోవలసిందిగా కోరుతున్నాం. ప్రజలందరూ హెడ్మాస్టరు గారిపై ఒత్తిడితెచ్చి విద్యార్థిహక్కుల కాపాడేటట్లు చేయాలని కోరుతున్నాం.

ఈ విషయంలో డాక్టరు రాజగోపాల్, పాకం చిన్నమగ్గప్ప, సిలార్ అబ్దుల్ రజాక్ సాహెబ్, ఆర్. వెంకటనాయుడు, తాడిపేని వెంకటేశ్వరరావుగార్లు పైవిద్యార్థి హక్కుల కోసం పాటుబడుతూ అందోళన చేయుట ప్రశంసనీయమైన విషయము.

వీర చైనా యోధులకు ఐక్య విద్యార్థుల అభివందనాలు

జూలై 7వ తేదీన విజయనగరంలో చైనా దినోత్సవం జరిగింది. జి. రాజేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఈసందర్భంలో పట్టణవిద్యార్థిసంఘం, పట్టణవిద్యార్థి కాంగ్రెసు కలిసి పనిచేయడం ఒక విశేషం. 7 సంవత్సరాలుగా జపాను పాసిజాన్ని ఎదుర్కొని వీరోచితంగా పోరాడుతున్న చైనా సోదరులను అభివందించుతూ సూర్యనారాయణ, రంగాచారిగార్లుమాట్లాడారు. జపాను ముష్కరుల నెదిరించి పోరాడుచున్న చైనావీరుల నభివందించుతూ తీర్మానం గావించబడింది.

హిందుస్తానీపట్ల ఈ విముఖత్వం ఎందుకు?

దక్షిణ హిందూదేశంలో 1918 నుండి హిందూస్తానీప్రచారం జరుగుతూంది. కాంగ్రెసు ప్రభుత్వం రాకముందు కూడా కొన్ని జిల్లా బోర్డులూ, మునిసిపాలిటీలూ తమతమపాఠశాలల్లో హిందూస్తానీకి స్థానంయిచ్చారు. ఆంధ్ర, మద్రాసు, విశ్వ విద్యాలయాలుకూడా "హిందీ భాషాప్రవీణ", "హిందీ విద్వాన్" లాంటి పరీక్షలు ప్రవేశపెట్టాయి. కాంగ్రెసు మంత్రివర్గం 1, 2, 3, ఫారాల్లో హిందూస్తానీ నిర్బంధ విషయంగా పెట్టింది. "సలహాదార్ల ప్రభుత్వం" దానిని ఐచ్ఛిక విషయంగా మార్చింది.

యుద్ధకారణంగా వార్ టెక్నిషియన్ల ట్రెయినింగు సెంటర్లన్నిటిలోను నిర్బంధంగా హిందూస్తానీ నేర్పబడుతోంది. అలాంటి సమయంలో గుంటూరు, నెల్లూరు, అనంతపూర్ జిల్లాబోర్డులు కొన్ని పాఠశాలలలో హిందీనితీసివేస్తూ ఆర్థికస్థితి బాగా లేనందున ఈ పని చేశామంటూ చెప్పడం వింతగావుంది. హిందూస్తానీ ఉపాధ్యాయులకిచ్చే డబ్బుతోనే బోర్డు ఆర్థికపరిస్థితులు బాగుపడతాయా? హిందూస్తానీ ప్రవేశపెట్టనందున ప్రభుత్వం ఇచ్చేగ్రాంటు కూడా జిల్లాబోర్డులకు పోతుంటే, దానికేమంటారు?

కనుక ప్రజాసామాన్యం అంతా, హిందూస్తానీ పండితులు, భాషాభిమానులు, ఉపాధ్యాయులు - విద్యార్థులు అంతా అందోళనచేసి, తిరిగి హిందూస్తానీ ప్రవేశపెట్టేటట్లు చేయాలి - అని ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘకార్యదర్శిగావున్న వరాల గోపాలకృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

సోదరీ! జోహారులు

కామ్రేడ్ పుచ్చల గురవమ్మ షుమారు 2, 3 సంవత్సరములనుండి మహిళా ఉద్యమములో పాల్గొని స్త్రీల హక్కుల కొరకు తీవ్రంగా కృషిచేసింది. పత్తేదాద, రామచంద్రరావుపేటలలో (పశ్చిమ గోదావరి) మహిళాసంఘాలు ఏర్పరుటకు, చురుకుగా పనిచేయుటకు, కృషిచేసింది.

జూన్ 8వ తేదీని కామ్రేడ్ గురవమ్మ మనల్నివిడిచి పోయింది. ఆమె కుటుంబానికి మాసానుభూతి తెలియజేస్తున్నాం. ఆకామ్రేడ్ కివే మా జోహారులు.

దిక్కూ తెన్నూ తెలియకుండా తబ్బిబ్బుపడుతున్న నాజీసేనలు

— తుమ్మల వెంకటరామయ్య



మార్షల్ టిటో

[illegible] సోవియట్ సేనల [illegible] దిగ్విజయంగా [illegible] పోగొట్టుకొంటున్నాయి. [illegible] శరవేగంతో ముందుకు పోవడంవల్ల [illegible] అగ్రగామిం తోంది.

[illegible] రెడ్ ఆర్మీ [illegible] తూర్పుప్రష్యా సమ్మంలోను [illegible] సోవియట్ సేనలు విముక్తి చేశాయి. [illegible] కౌనాస్, ఇది లిథూనియా ముఖ్యపట్టణం) పట్టణాల మధ్యనున్న నీమెన్‌నదిని దాటి తూర్పుప్రష్యాపై కి రెడ్ ఆర్మీ పురోగమించుతోంది. నీమెన్ శ్రేణిని [illegible] గావించుతోంది.

[illegible] ప్రష్యా [illegible] సరిహద్దు [illegible] రేడియో [illegible] వస్తున్నాయి.

ఇంతేగాక, టార్నపోల్ - [illegible] మధ్య [illegible] దేశమంతటా సోవియట్ ప్రారంభించిందని జర్మన్ వార్తాసంస్థ ప్రకటించుతోంది.

తూర్పు ప్రష్యా, వార్సా, బల్గేరియాల చేరడానికి [illegible] మరొకటి ముందుకు పోవాలి. రెడ్ ఆర్మీ సైన్యాలు పురోగమిస్తున్నాయి.

[illegible] తబ్బిబ్బు పడుతున్నారు. [illegible] అర్థం ఎక్కడా పొందలేదు."

అంతర్జాతీయ పత్రిక సోవియట్ విజయాన్ని యీవిధంగా వర్ణింపుతోంది. "1918 నాటినుండి నేటివరకు యూరపులో ఇలాంటి దృశ్యం కన్పడలేదు. జర్మన్ సైన్యాలు ఛిన్నాభిన్నమైనాయి; [illegible] తమను [illegible] వారికి [illegible] లొంగిపోతున్నారు.

"[illegible] (క్రెంకో [illegible]) ఇదివరకెన్నడూ ఎవరూ కనివినియుండలేదు."

ఫ్రెంచి స్వతంత్రకమిటీ విజయం

ఫ్రాన్సు యుద్ధంలో మిత్రసైన్యాలు నెమ్మదిగా నెమ్మదిగా విజయాలు సాధించుతున్నాయి. కాన్ - [illegible] మిత్రసేనలు [illegible] కాన్ చుట్టూ [illegible] యుద్ధం సాగుతోంది. [illegible] రోమెల్ (జర్మన్ సేనాని) 7 [illegible] ఉపయోగించి భీకర యుద్ధం చేస్తున్నారు. [illegible] అమెరికన్ సేనలు [illegible] యుద్ధం [illegible] ఇంతకన్న పెద్ద యుద్ధాలకు [illegible] సిద్ధపడుతున్నాయి.

అటు సోవియట్ విజయాలు ఇటు మిత్రసైన్యవిజయాలు ఫ్రెంచి ప్రజలను, ఇతర యూరోపియన్ ప్రజలను ఉత్తేజపరుచుతున్నాయి. ఫ్రెంచి ప్రజలనేక పట్టణాలను విముక్తిగావించుకున్నారు. [illegible] తిరుగుబాట్లు ఇదివరకటికన్నా [illegible] అలాంటి వార్తలే వస్తున్నాయి.

[illegible] ఫ్రెంచి ప్రజలను ఇంకను అణచిపెట్టాలనే సామ్రాజ్యవాదుల ఆశలుకూడ భగ్నమవుతున్నాయి.

ఫ్రెంచి స్వతంత్రకమిటీని రూజ్‌వెల్టు గుర్తించక తప్పిందికాదు. ఈడెన్ సైతం [illegible] ఫ్రెంచి [illegible] పరిపాలనాధికారాన్ని ఫ్రెంచి స్వతంత్రకమిటీ కలిగియున్నట్లు [illegible] ఒప్పుకోక తప్పిందికాదు. ఇది ఫ్రెంచి ప్రజలకే కాక ప్రపంచప్రజలకొక అఖండవిజయం. [illegible] సోవియట్ ఫ్రెంచి స్వతంత్రకమిటీని [illegible] గుర్తించింది. కాని బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదులు [illegible] చివరకు ఫ్రెంచి స్వతంత్రకమిటీని గుర్తించడానికి [illegible] కాని ఫ్రెంచి ప్రజల స్వాతంత్ర్య సమరంవల్ల, ప్రపంచ ప్రజల ఆందోళనవల్ల [illegible]

ఫ్రెంచి స్వతంత్రకమిటీ ఫ్రెంచి ప్రజల ప్రతినిధి. అది పారిస్సుంతో పోరాడే అన్ని పక్షాల ప్రాతినిధ్యం వహించుతోంది. [illegible] ప్రభుత్వకార్యాలయం ఏర్పరచుకొని పనిచేస్తోంది. రహస్యంగా ఫ్రాన్సులో పనిచేస్తున్న వివిధపక్షాల ప్రతినిధులు 31 గురితో ఒక శాసనసభ ఏర్పరచి పనిచేస్తోంది. ఫ్రెంచి స్వతంత్రకమిటీకి అన్ని విషయాలలోను సలహాఇచ్చి శాసనసభ సహాయపడుతోంది. స్వతంత్ర కమిటీలో అభివృద్ధి కాముకులైన నాయకులు [illegible] కమ్యూనిస్టులు [illegible] అగ్రగాములై పనిచేస్తున్న కమ్యూనిస్టుల తరఫున ఇద్దరు కమ్యూనిస్టు మంత్రులు ఫ్రెంచి స్వతంత్ర కమిటీలో పనిచేస్తున్నారు. (ఫెర్నాండ్ గ్రెనియర్, ఫ్రాంకోయిస్ బిల్లో, అనేవారలు) ఇదివరకెన్నడూ కమ్యూనిస్టులు ఫ్రెంచిమంత్రివర్గంలో పనిచేయలేదు. [illegible] నాజీరాక్షసులకు విరుద్ధంగానిక్కవరచి ఫ్రెంచి స్వాతంత్ర్యఉద్యమాన్ని ముందుకుతీసుకపోవడంవల్లనే ఇదిసంభవించింది. ఈనాడు ఫ్రెంచిస్వతంత్రకమిటీ సాధించిన విజయం, ముమ్ముందు నూతన ప్రపంచంలో ఫ్రాంసుకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని తెలియజేస్తోంది.

టిటో విజయం

ప్రపంచ ప్రజాశక్తితో సోవియట్ [illegible] జరిగే ఈ ప్రజాయుద్ధంలో సామ్రాజ్యవాదుల ఆశలు నెరవేరజాలవనడానికి మరో నిదర్శనం యుగోస్లావియా.

చిన్నచిన్న గెరిల్లా ముఠాలతో ప్రారంభించి నేడు 3 లక్షల సైన్యంతో యుగోస్లావియా విముక్తికై పోరాడే మార్షల్ టిటోను గుర్తించకుండా బ్రిటిష్-అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నించారు. [illegible] మిహాలోవిచ్ [illegible] యుద్ధానంతరం యుగోస్లావియాను అతనిద్వారా ఏలాలనుకొన్నారు కాని అది విఫలమైంది. చివరకు లొంగక తప్పిందికాదు. టిటోను గుర్తించారు.

గతఆరునెలలో టిటో రాజకీయంగా సాధించిన విజయాలు చూడండి. అతడు ఏర్పాటు చేసిన సైనిక రాయబారాన్ని [illegible] పంపిన సైనిక రాయబారాన్ని అధికారికంగా గుర్తించారు మిత్రసైన్యాలు [illegible] గానో అయుధసంపత్తిని సహాయం చేస్తున్నాయి. విముక్తిచెందిన ఆదేశంతో పునర్నిర్మాణానికి సహాయంగా 70 మంది వర్కర్లు పంపబడ్డారు. వీరిని, "యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘవారు" అంటారు.

ఇంతేగాదు, ప్రవాసంలోవున్న యుగోస్లావియా రాజప్రభుత్వంలోకూడా మార్పులు వచ్చాయి. అభివృద్ధినిరోధకులతోగూడిన ప్యూరిచ్ మంత్రివర్గం మేనెలలో రద్దయింది. తర్వాత మితవాదియైన సోవనావిచ్‌తో మంత్రివర్గం ఏర్పరచాలని పీటర్‌రాజు చేసిన ప్రయత్నంకూడా విఫలమయింది. టిటోకు అనుకూలంగావున్న మంత్రులెవ్వరూ అతనిక్రింద పనిచేయమని చెప్పారు. చివరకు క్రోషియాకు గవర్నర్‌గా పనిచేసిన డాక్టర్ సుబాసిక్ మంత్రిఅయ్యారు. అతడు మొదట చేసినపని టిటోతో ఒడంబడికకు ప్రయత్నించడం. జూన్ 1వ తేదీన [illegible]

[illegible] జూలై 11వ తేదీన [illegible] యుగోస్లావియా రాజు [illegible] దేశస్వాతంత్ర్యం [illegible] మార్షల్ టిటో నాయకత్వం [illegible] (అంటే [illegible]) అంగీకరించారు. [illegible]

17-7-44 [illegible]

[illegible] ఫ్రెంచి [illegible] కమ్యూనిస్టులు [illegible] మార్షల్ [illegible]

తిండికోసం కుటుంబాలు కదలిపోతున్నాయి

చీపురుపల్లితాలూకా పరిస్థితులు

విశాఖజిల్లాలో కరువుపరిస్థితులకు బాగా సుపరిచితమైన ప్రదేశాల్లో చీపురుపల్లితాలూకా ఒకటి. అసలే దారిద్ర్యంవల్ల వంటి. దానిమీద మొన్నటి తుపాను. అసలైన ఇప్పుడు కరువు పరిస్థితుల ఊహించుకోవచ్చును. ఈ పరిస్థితులకు అక్కడి అధికారుల అవకతవకలు, దురాశాపరుల దోపిడీ తోడవుతున్నాయి.

ఈ తాలూకాలోని గ్రామాలలో 1000 మందికి వారానికి 10 మణుగుల చొ॥ బియ్యంకోటా యివ్వబడింది. కాని ఇది పేరుకి మాత్రమే. నిజానికి మూడువారాలకి రెండుసార్లే కోటా పంపకం కావడంకూడా జరుగుతూంది. తాలూకాలో మూడువేల్లు, మూడేసివేల జనాభా గల గ్రామాల్లో, రేషన్‌కార్డులు పంచిపెట్టారు. చీపురుపల్లి యూనియన్‌కు చెందిన గ్రామాల్లో 1-12-48 నుంచి రేషన్‌కార్డులు పంచారు. రోజుకు మనిషికి పావుశేరుచొప్పున కోటానిర్ణయించారు. తెరపిలేకుండా ఆందోళన చేయగా ఈ సంవత్సరం మేనెల నుండి కోటాను అర్ధశేరుకి పెంచారు. కాని కోటా ప్రకారం ప్రభుత్వోద్యోగులకు మాత్రమే బియ్యం దొరుకుతూంది. మిగతా వారికి పావుశేరే గతి అవుతూంది. మిగిలిన సరుకంతా దొంగమార్కెట్టుకు చేరుతూంది. ఎక్కువకోటా సంపాదించిన కోటాదార్లుకూడా ఈ దొంగవ్యాపారం చేస్తున్నట్లు వార్త.

బ్రతుకు దుస్తరం

పట్టణాలున్న ప్రాంతాల్లోనే పరిస్థితులిలా దుర్భరమౌతూంటే, ఇక గ్రామాలసంగతి వేరే చెప్పనక్కరలేదు. రోజుకూలీలవారికి, చేతివృత్తులవారికి రోజు గడవడమే దుస్తరంగా ఉంది. కుటుంబానికి, వారానికి రు. 0-8-0 బియ్యం దొరకడం గగనంగా ఉంది. తాలూకాలో రోజుకూలీలకు 0-8-0 నుండి 0-6-0 వరకే. ఈ సంపాదనతో దొంగమార్కెట్ల నెలా సమీపించగలరు?

బ్రతుకు గడవటం కష్టమయేసరికి, ఇళ్లు వాకిళ్లు విడిచి, వృత్తులను వదులుకొని, పొట్టకూటికోసం ప్రయాణాలు ప్రారంభించారు. కొండూరు, బొద్దాం, చీపురుపల్లి, గురివింద అగ్రహారం, రాయవలస, శేకవరాపుపేట, లాంటి మొదలైన గ్రామాలనుండి వంద కుటుంబాలకుపైగా కదలిపోయాయి. వీరిలో ఎక్కువమంది వ్యవసాయకూలీలు, పేదరైతులు, చేనేతకార్మికులు.

అన్నం పెట్టమంటే—

నానాటికీ తీవ్రమౌతూన్న ఈ విషమపరిస్థితులను తెలియజేసి, దొంగవ్యాపారాన్నరికట్టి, ప్రజలకు బియ్యం సరిగా అందజేసి, గ్రామజీవనాన్ని కాపాడమని రివెన్యూశాఖ వారికి ఎంతచెప్పినా, లాభంలేకుండా ఉంది. ఈ విషమపరిస్థితుల నెదుర్కోడానికి ఈనెల మొదటివారంలో చీపురుపల్లి ఏరియాలో అన్నివర్గాల ప్రతినిధులుకలిసి ఆహారకమిటీని ఏర్పరచుకొన్నారు. జిల్లాలో పర్యటనచేస్తూ కలెక్టరు, ఆహారకమిషనరు ఈనెల 5వ తేదీన చీపురుపల్లి రాగా, ఈ కమిటీ ఒక డెప్యుటేషన్ తీసుకువెళ్ళింది. 3000 మంది ప్రజలు ఈసందర్భంలో సమీకరింపబడ్డారు. 20 మైళ్ళ దూరంనుండి కూడ జండాలు కట్టుకొనివచ్చారు.

—ప్రభుత్వోద్యోగులు, ఇతరులు అనే భేదంలేకుండా, అందరికీ సరిసమానంగా మనిషికి రోజుకి అర్ధశేరు కోటా నిర్ణయించాలని;

—గ్రామ కోటా 1000 మందికి వారానికి 50 మణుగులు ఇవ్వాలని;

—దొంగవ్యాపారాన్నరికట్టి, ప్రజలకు ఆహారం సక్రమంగా అందజేయుటలో ఈ కమిటీ సహకారం పూర్తిగా పొందాలని, దీనినే తాలూకా కమిటీగా నిర్ణయించాలని కోరారు.

ఈకోర్కెలకు ఆహార కమీషనరిచ్చిన బాధ్యతారహిత సమాధానం చూడండి.

ఉన్నదానితో తృప్తిపడమన్నారు.

కుటుంబాలు కదిలిపోతున్నాయంటే—

కూడుదొరికే దగ్గరకుపోయి బ్రతకడమే కావాలన్నారు.

బెంగాల్‌లో తిండికోసం ఉన్న ఊరువదిలి కలకత్తా వీధుల్లోకొచ్చి ప్రజలు పడిన పాట్లు ఈఉద్యోగి మరచిపోయారుకాబోలు. బాధ్యతలను గుర్తించని ఇలాంటి అధికారులే బెంగాల్ విషాదగాధకు మూలపురుష కారణం. ఇలాంటివారిపై ప్రభుత్వం వెంటనే తగినచర్య తీసుకోవాలి. స్థానికాధికారుల అవకతవకలను, దొంగవ్యాపారాన్ని అరికట్టి, చీపురుపల్లి తాలూకా ప్రజల ఇబ్బందులను తీర్చాలి. ప్రజలు తమ ఆహార కమిటీని పూర్తిగా బలపరిచి, దానిద్వారా తమ కోర్కెలను సాధించాలి.

*

అధికోత్పత్తికి వ్యవసాయ శాఖ సహకారం

చీపురుపల్లి తాలూకాలో గత సంవత్సరం తుపానువల్ల వరిపంట పూర్తిగా పోయింది. ముందుపంటకు విత్తనాలుకూడా లేకుండా పోయాయి. ఈ విషయమై రైతుసంఘం తీవ్రాందోళన సాగించింది. తత్ఫలితంగా ఇప్పుడే వ్యవసాయశాఖవారు 4000 బస్తాల విత్తనాలు, 600 బస్తాల ఎరువు రైతులకు పంచి ఇచ్చారు.

నాయకులు జైళ్లలోవున్నప్పుడు కమ్యూనిస్టుల ప్రజా[illegible]

2000 ప్రజల యెదుట రాష్ట్రకాంగ్రెసు నాయకుని ప్రశంస

జులై 2వ తేదీని అనంతపురంలో జిల్లా రైతుసంఘ యాజమాన్యాన బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. 2000 మంది ప్రజలు దానికి హాజరయారు. మొన్న మొన్ననే జైలు నుండి విడుదలయివచ్చిన రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ జె. సి. నాగిరెడ్డిగారు సభ కధ్యక్షతవహించారు.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులైన కడియాల గోపాలరావుగారు ఉపన్యసిస్తూ, ప్రపంచమంతటా ప్రజాఉద్యమాలు ఏవిధంగా ఫలిస్తున్నాయో వివరించారు. సామ్రాజ్యవాదుల ప్రజా వ్యతిరేకపై ఇది ఎలా దెబ్బతీస్తూందో ఉదాహరణపూర్వకంగా స్పష్టీకరించారు. మన దేశంలోకూడా వివిధ పక్షాల దేశభక్తులు, ప్రజలు ఏకముఖంగా పనిచేస్తే, మన స్వాతంత్ర్యోద్యమాన్ని చక్కగా బలపరుచుకోగలమని తెలియజేశారు.

తరువాత రాష్ట్రరైతుసంఘనాయకులైన వావిలాల గోపాలకృష్ణయ్యగారు, అనుమర్లపూడి సీతారామారావుగారు, వందూరి ప్రసాదరావుగారు దేశంలోపేర్పడ్డ కరువుసమస్యనుపరిష్కరించడానికి అన్ని పార్టీల దేశభక్తులు కలిసి పనిచేయవలసిందని, రైతుసంఘంద్వారా రైతాంగ హక్కులకై పోరాడవలసిందని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో యిలా చెప్పారు:

"జాతీయనాయకులు జైళ్లల్లో ఉన్నప్పుడు కమ్యూనిస్టులు ప్రజాశ్రేయస్సుకై పాటుపడ్డం హర్షించవలసిన విషయం. కమ్యూనిస్టుపార్టీయొక్క రాజకీయాలలో నాకు కొన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ, వారు దేశభక్తులు. కరువునుండి ప్రజలను కాపాడుటకు తప్పక అందరం కలిసి కృషి చేయగలం. జైలునుండి నేను విడుదల అయి వచ్చినప్పుడు కమ్యూనిస్టులంటే నాకు కొన్ని సందేహాలుండేవి. కాని, అవి ఆధార రహితములని క్రమంగా తెలుసుకున్నాను."

స్వార్థపరుల ఆటంకాలకు చావుదెబ్బ

గుడూరు తాలూకాలో వ్యవసాయపు అదను సమీపించింది. కాని, పారలు, కర్రులు యితర పనిముట్లు దొరక్క రైతులు యిబ్బంది పడుతున్నారు. అసలే సరుకు తక్కువగా వస్తోంది. దాన్ని చిల్లరవ్యాపారస్తులు దొంగమార్కెట్లో విపరీత ధరలకు అమ్ముతున్నారు. కో-ఆపరేటివ్ స్టోర్సు కార్యదర్శి సహితం తనకు వచ్చిన బండి పట్టాల స్థానంలో 3 పాళ్లు కంట్రోల్‌రేటును మించి అమ్మాడు.

తాలూకా రైతుసంఘం యిట్టి అక్రమచర్యల నరికట్టి, రైతులకు విరివిగా యినుప పనిముట్లను సప్లయి చేయించుటకు పూనుకొంది. కో-ఆపరేటివ్ స్టోర్సు కార్యదర్శి ప్రవర్తనను 500 కరపత్రాలద్వారా ప్రజలలో బహిరంగ పరచింది. దీనితో అదుపు దిగివచ్చాడు. రైతుసంఘంతో సహకారం చేయడానికి అంగీకరించాడు. నాల్గవసారి కొద్దిరోజులలో బండిపట్టాలు వస్తాయనగా ఏ గ్రామానికి యెంతెంత సరుకు యివ్వాలో ఆ ఉభయులూ కలిసి ఒక జాబితా తయారు చేశారు. అనుకున్న సరుకు కొన్నాళ్లకు వచ్చింది. 33 జతల బండిపట్టాలు 26 గ్రామాలలో కంట్రోల్‌రేట్లకు పంచిపెట్టబడ్డాయి. 33 మంది పేదరైతులు, 8 గురు ధనికరైతులు, 6 గురు బండి ఆధారంతో జీవించేవారు సహాయం పొందారు. ఇలాగే కో-ఆపరేటివ్ స్టోర్సుకు వచ్చిన పారలను తాలూకా రైతుసంఘం 6 గ్రామాలలో 35 గురికి అమ్మించింది. ఒక్కొక్క దాని రు. 0-6-6 కు లభించింది. అదేరకం చిల్లరవ్యాపారస్తులవద్ద రు. 1-14-0 కు అమ్మబడేది.

దొంగమార్కెట్లో విపరీత ధరలకు అమ్మబడుతూన్న సరుకును రైతులకు చౌకగా లభించేటట్లు చేయడానికి తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహకులు 16 గురు రైతు ప్రతినిధులతో సబ్‌కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళారు. సబ్‌కలెక్టరు చిల్లరవ్యాపారస్థుల్ని మందలించుటకు వాగ్దానం చేశారు.

★

కూలీలు భూమిని సాధించారు

చీపురుపల్లి తాలూకాలో చుక్కవలస(?) గ్రామ వ్యవసాయకూలీలు ఒక బంజరుకు దరఖాస్తు పెట్టారు. కాని ఎప్పటికి కలెక్టరు ఈనెల రెండవ తేదీని ఆభూమిని వేలం పాడారు. అధికోత్పత్తి సాగించాలనే దీక్షతో కూలీలందరు ఎకరాకు రు. 250 లు. చొప్పున, 25 ఎకరాలను పాడారు.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE